సూర్య దినపత్రిక

www.suryaa.com

రంగారెడ్డి - వికారాబాద్ మేడ్చల్

ఆదివారం | పేజీలు : 8 | 7 ఏప్రిల్ 2024


## చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల నిర్వహణలో పాల్గొన్న కలెక్టర్,ఎస్పీ



సమావేశంలో పాల్గొన్న కలెక్టర్, ఎస్పీ.

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(ఏప్రిల్06)ః శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ కార్యాలయంలో రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శాశంక ఆధ్వర్యంలో చేవెళ్ల పార్లమెంటు ఎన్నికల నిర్వహణపై శనివారం ఎఆర్ఓలు,నోడల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి,ఎస్పీ కోటిరెడ్డి,తాండూరు ఆర్డీఓ శ్రీనివాస్ రావు పాల్గొన్నారు.

### అమ్మ ఆదర్శ పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు

# ప్రతిపాదనలను సమర్పించాలి

### మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతం




మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్(ఏప్రిల్ 06): అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలచే పాఠశాలలో మౌళిక వసతుల కల్పన కొరకు క్షేత్రస్థాయి లో పనులను పరిశీలించి పూర్తి చేసిన ప్రతి పాదనల నివేదికలు వెంటనే సమర్పించాలని మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతం పోట్రూ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం రోజున వీసీ మీటింగ్ హాల్లో ఏర్పాటుచేసిన సమావేశంలో కలెక్టర్ గౌతమ్, అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్య, ఇఇ, పిఆర్, ఈఈఆర్అండ్‌బి, ఎంఏయుడి, ఆర్ డబ్ల్యుస్, ఈడబ్ల్యూఐడిసీ అధికారులతో కలిసి సమావేశమయ్యారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ... మౌలిక వసతుల కల్పనకు అవసరమైన పాఠశాలలను సందర్శించి నిర్వహించాల్సిన పనుల ఫైనల్ ఎస్టిమేషన్‌ను రూపొందించి వెంటనే పంపాలని కలెక్టర్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలలో త్రాగునీటి సౌకర్యం, తరగతి గదుల మేజర్, మైనర్ మరమ్మతులు, టాయిలెట్ మరమ్మతులు, బాలికల కోసం అదనపు టాయిలెట్ల నిర్మాణ పనులు, విద్యుత్ సౌకర్యం, పెయింటింగ్ వంటి మౌలిక వసతుల పర్యవేక్షణ పనుల వ్యయ అంచనాలను త్వరిత గతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. క్షేత్రస్థాయిలో పాఠశాలలను తనిఖీ చేసి పక్కాగా ప్రతిపాదన రూపొందించాలన్నారు. పాఠశాలలో మౌలిక వసతుల పనులు అమ్మ ఆదర్శ కమిటీ ద్వారానే పూర్తి చేయాలన్నారు. పాఠశాల మౌలిక వసతుల కల్పన కోసం అవసరమైన నిధులను ప్రభుత్వం అందిస్తుందని వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ఏఏ పాఠశాలలో ఏఏ పనులు చేపట్టాలో సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలలో చేపట్టాల్సిన పనుల గురించి కార్యాచరణ రూపొందించుకోవాల్సిందిగా కోరారు. జిల్లాలో ఉన్న ఇంజనీరింగ్ అధికారులు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరులు క్షేత్రస్థాయిలో పనులను పరిశీలించి అవసరమైన ప్రతిపాదనలు త్వరగా సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చేపట్టాల్సిన పనులలను కొన్నింటిని గుర్తించడం జరిగిందన్నారు. మిగిలిన పాఠశాలలను కూడా గుర్తించి త్వరగా నివేదిక సమర్పించాలన్నారు. మౌలిక వసతులకల్పనతో పాఠశాలల అభివృద్ధికి ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి విజయ్ కుమారి, డిఆర్ డిఎ పిడి సాంబశివరరావు, మెప్మా అధికారి అనిల్, ఆర్అండ్‌బి ఈఈ శ్రీనివాస్, ఈ డబ్ల్యూ ఐడిసీ, పంచాయతీ రాజ్ , ఏ ఎం ఓ రవీంద్ర రాజ్, టిఎస్ఈ డబ్ల్యూ ఓడిసి, డిప్యూటీ ఈఈ బుగ్గయ్య, ఈఈ దుర్గ ప్రసాద్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## అదనపు కట్నం కోసం వేధింపులు

### అత్తారింటి ముందు కోడలు ధర్నా



ఘట్కేసర్, మేజర్ న్యూస్ (ఏప్రిల్, 06): అదనపు కట్నం తీసుకు రాలేదని ఇంట్లోకి రానియటం లేదని ఓ యువతి అత్తారింటి ముందు ఆందోళన కు దిగింది. ఘట్ కేసర్ మున్సిపాలిటీ ఎన్ఎఫ్‌సీ నగర్ రైల్వే గేటు సమీపంలో నివాసం ఉంటున్న రామిడి ప్రతాపరెడ్డి, బుచ్చమ్మల కుమారుడు విష్ణువర్ధన్ రెడ్డికి యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలం బ్రహ్మణపల్లి కి చెందిన సురకంటి భూపాల్ రెడ్డి, బాలమణిల కూతురు రాధికతో 2021 నవంబర్ లో వివాహం జరిగింది. 2 సంవత్సరాల కూతురు ఉంది. అర ఎకరం భూమి, 40 తులాల బంగారం, కిలో వెండి, 10 లక్షల నగదు ఇచ్చి వివాహం జరిపించారు. గత సంవత్సర కాలంగా అదనపు కట్నం తీసుకు రమ్మని పంపించి ఇంట్లోకి రానివ్వటం లేదు. పలు మార్లు పెద్దల సమక్షంలో పంచాయతీ నిర్వహించటంతో పాటు పోలీసులను ఆశ్రయించిన మాట్లాడేందుకు నిరాకరించారు. దింతో న్యాయం కావాలని కోరుతూ బాధిత యువతి తల్లి తండ్రులతో కలిసి ఇంటి ముందు బైఠాయించి ధర్నాకు దిగింది.

## కాంగ్రెస్ రైతు వ్యతిరేక ప్రభుత్వం

### మాజీ ఎమ్మెల్యే ఆనంద్




8లో

### బాలికపై ఆటో డ్రైవర్

# అత్యాచారం

● బాలిక తల్లి ఫిర్యాదుతో కేసు నమోదు ● వివరాలు వెల్లడించిన కరన్ కోట్ విటల్ రెడ్డి

తాండూరు రూరల్,మేజర్‌న్యస్ (ఎప్రిల్ 16)ః ఓ బాలికను ఆటో డ్రైవర్ నమ్మించి బెధిరించి అత్యాచారానికి పాల్పడిన సంఘటన మండల పరిధిలో చోటు చేసుకుంది. సంఘటనపై కరణ్ కోట్ ఎస్ఐ విఠల్ రెడ్డి తెలిపిన వివరాలప్రకారం... మండలంలోని ఓ గ్రామానికి చెందిన బాలిక(17) పదో తరగతి సప్లిమెంటరీ పరీక్షలు రాస్తోంది. మండలంలోని ఐనెల్లి గ్రామానికి చెందిన బూడిద అంబేష్ తన ఆటోలో ప్రతి రోజు వస్తున్న బాలికతో సన్నిహితం పెంచుకున్నాడు. ఈ నెల 4వ తేది గురువారం తాండూరు పట్టణం లోని హనుమాన్ ఫంక్షన్ హాల్లో స్నేహితురాలి పెళ్లికి వెళ్లిన విషయం తెలుసుకున్న అంబేష్ కూడా అదే



మిగతా 3లో

# అవినాష్ రెడ్డి లాంటి హంతకులు చట్టసభలకు వెళ్లొద్దు




హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : గత ఎన్నికల్లో సానుభూతి కోసమే వైయస్ వివేకానంద రెడ్డిని హత్య చేశారు. ఆ ఎన్నికల్లో అవినాష్ గెలువు కోసం తన తండ్రి ప్రచారం చేసిన చంపేశారని వైయస్ సునీత రెడ్డి అన్నారు. శనివారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో వివేకానంద రెడ్డి మరణానికి ముందు జరిగిన సంఘటనలు తర్వాత జరిగిన పరిణామాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరంగా తెలిపారు.. సిబిఐ, కోర్టులలో న్యాయం జరగాలంటే ఆలస్యం అవుతుంది. అందుకే ప్రజాక్షేత్రంలో పోరాటం చేస్తున్నాను అన్నారు. ప్రతీకారం తీర్చుకోవడం నా ధ్యేయం కాదని అలా అనుకుంటే తన తండ్రిని చంపిన వారిని కడపకు వెళ్లి ఈ పాటికే నరికేసే దాన్నని చెప్పారు. తన వెనకాల టిడిపి మరియు ఏ ఇతర పార్టీలు లేవని స్పష్టం చేశారు. 2009లో వైఎస్ రాజశేఖర్ రెడ్డి చనిపోయాక కుటుంబంలో విభేదాలు తలెత్తాయని అన్నారు. ప్రతిసారి కడప ఎంపీ, పులివెందుల ఎమ్మెల్యే సీట్లలో మా కుటుంబం నుండే పోటీ చేస్తారు. 2009 ముందు వరకు ఎంపీగా వివేక, ఎమ్మెల్యేగా వైయస్ పోటీ చేస్తూ వచ్చారు. జగన్, విజయమ్మ కాంగ్రెస్కు రాజీనామా చేసింది వివేకాకు మంత్రి పదవి ఇచ్చినందుకే అన్నారు. వివేక హత్య వెనకాల బెంగళూరు ల్యాండ్ సెటిల్మెంట్ గాని మరే ఇతర కారణాలు గాని లేవని సిపిఐ ఎప్పుడో స్పష్టం చేసినట్టు చెప్పారు. పులివెందులలో వివేకానంద రెడ్డి రాజకీయ జీవితం ఉండొద్దని కుట్ర చేశారు .అందుకే 2019లో ఎన్నికలకు ముందు ఆయన ఓటును సైతం తొలగించారు. జగన్ జైల్లో ఉన్నప్పుడు పార్టీని బ్రతికించడం కోసం షర్మిల మూడు వేల కిలోమీటర్ల పాదయాత్ర చేసిందని గుర్తు చేశారు. జగన్ మాత్రం పార్టీ కోసం పని చేసిన వివేకా షర్మిలకు అన్యాయం చేశాడని వాపోయారు జగన్ జైల్లో ఉన్న సమయంలో 2012 బై ఎలక్షన్లలో షర్మిల పోరాటంతోనే వైసీపీకి సీట్లు వచ్చాయి. దీంతో షర్మిల చర్మిష్మ ప్రజల్లో పెరగనుండడంతో అక్కస్సుతో ఆమెను దూరం పెట్టారు. 2019 ఎలక్షన్లో షర్మిలకు కడప లేదా వైజాగ్ నుండి సీటు ఇస్తారని భావించారు ,కానీ జగన్ మాత్రం ఎలాంటి సీటును కేటాయించలేదు. ఈ ఎన్నికల్లో జగన్ అవినాష్ రెడ్డిలు ఓడిపోవాలి షర్మిల గెలవాలని కోరారు. అలాంటప్పుడే అధికార దుర్వినియోగం జరగదని, కేసు విచారణ నిష్పక్షపాతంగా జరిగి అసలైన నేరస్తులకు శిక్ష పడేందుకు అవకాశం ఉంటుందని వెల్లడించారు. రేవు ఎన్నికల్లో అవినాష్ రెడ్డి ఓడిపోయిన నా పోరాటం తన తండ్రి ఆత్మ శాంతి చేకూరే వరకు కొనసాగుతూనే ఉంటుందని స్పష్టం చేశారు.

## జీతేపీర్ దర్గాను సందర్శించిన ఎమ్మెల్యే వివేకానంద, ఎంపీ అభ్యర్థి లక్ష్మారెడ్డి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : బాచుపల్లి లోని జీతేపీర్ దర్గాను ఎమ్మెల్యే కేపీ. వివేకానంద, బిఆర్ఎస్ మల్కాజ్గిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి శనివారం సందర్శించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం రాబోయే ఎన్నికల్లో మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ గెలుపొందాలని కోరుతూ చాధర్ ను సమర్పించారు. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ సలీం, జీతేపీర్ దర్గా అధ్యక్షులు సయ్యద్ ఫరూక్ అలీ, దర్గా కమిటీ సభ్యులు, మైనార్టీ సోదరులు తదితరులు పాల్గొన్నారు

## రానున్న రోజుల్లో బండారి లేఔట్ ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేస్తాం : ఎమ్మెల్యే కేపీ.వివేకానంద

నిజాంపేట్ మేజర్ న్యూస్ : ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను దాదాపు పూర్తి చేశామని, రానున్న రోజుల్లో కూడా బండారి లేఔట్ ప్రాంతాన్ని మరింత అభివృఎద్ధి చేస్తామని, రాజకీయ నాయకుడు ప్రజల సంతోషాల్లోనే కాకుండా కష్టాల్లోను తోడున్నవుడే నిజమైన నాయకుడిగా ఎదుగుతాడని ఎమ్మెల్యే కేపీ వివేకానంద అన్నారు. శనివారం మల్కాజ్గిరి పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి బండారి లేఔట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి ఎమ్మెల్యే కేపీ. వివేకానంద, ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి హాజరయ్యారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ ఒకప్పుడు వర్షాకాలం వస్తే చాలు ముంపుకి గురి అవ్వడం, వేసవికాలం వస్తే చాలు త్రాగునీటి సరఫరా లేక ప్రజలు ఇబ్బంది పడేవారని గత పదేళ్ల కాలంలో కోట్లాది రూపాయల నిధులు వెచ్చించి వరదనీటి సమస్యను, త్రాగునీటి సరఫరా చేయడంతో ప్రజలకు ఎంతో ఉపశమనం కలిగిందన్నారు. అదేవిధంగా ప్రజా సంక్షేమం కోసం ఎన్నో సేవా కార్యక్రమాలను చేపడుతూ మంచి పేరు గడించిన రాగిడి లక్ష్మారెడ్డిని ఎంపీగా గెలిపించుకుని అభివృఎద్ధిని రెట్టింపు చేసుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగ రాయ ప్రసాద్, కార్పొరేటర్ జ్యోతి నర్సింహారెడ్డి, రవికాంత్, చందు ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.



## వినియోగదారులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలి : కొలన్ శ్రీనివాసరెడ్డి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : వినియోగదారుల అభీష్టం మేరకు వ్యాపారాన్ని నూతన అంగులతో అభివృఎద్ధి పరచాలని నూతనంగా చేపట్టిన వ్యాపారం దినదినాభివృఎద్ధి చెందుతూ, వినియోగదారులకు నాణ్యమైన ఆహారాన్ని, సరసమైన ధరలకు అందించాలని కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాసరెడ్డి అన్నారు. నిజాంపేట్ లోని రాజేష్, సురేష్ లు నూతన ఏర్పాటు చేసిన అక్షయపాత్ర హోటల్ ని శనివారం కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాసరెడ్డి చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించటం జరిగింది. ఈ సందర్భంగా నిర్వాహకులకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మధుసూదన్ రెడ్డి, లక్ష్మా రెడ్డి, శ్రీశైలం యాదవ్, వాసు వారగాని, ప్రవీణ్ రెడ్డి, ప్రేమ్ కుమార్ ఇతర నాయకులు పాల్గొన్నారు.

# దేశ సంక్షేమం కోసం ప్రధాని మోడీ ఉక్కు మనిషిలా పని చేస్తున్నారు

**• భావి తరాల భవిష్యత్ కోసం మరో సారి మోదీ ప్రధాని కావడం అవసరం**

**• మోఢీ పాలన దేశానికి శ్రీ రామరక్ష • మాజీ రాజ్యసభ సభ్యులు గరికపాటి మోహన్‌రావు**



వనస్థలిపురం,మేజర్న్యూస్ఃదేశ సంక్షేమం కోసం ప్రదీని నరేంద్ర మోఢీ ఉక్కు మనిషిలా పని చేస్తున్నారని, భావి తరాల భవిష్యత్ కోసం మోఢీ మరోసారి ప్రధాని కావాల్సిన అవసరం ఉందని బిజెపి జాతీయ నాయకులు, మాజీ రాజ్యసభ సభ్యులు గరికపాటి మోహన్‌రావు అన్నారు. దేశంలోని అన్ని వర్గాల ప్రజలు నరేంద్ర మోఢీ ప్రధానిగా ఉంటేనే శాంతి బధ్రతలు ఉంటాయని నమ్ముతున్నారని ఆయన పేర్కొన్నారు. శనివారం బిజెపి ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని వనస్థలిపురం డివిజన్ పరిధిలోని క్రాంతి హిల్స్ కాలనీ కమ్యూనిటీ హాల్‌లో బిజెపి రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు సామ రంగారెడ్డి ఆధ్వర్యంలో టిఫిన్ బైఠక్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా గరికపాటి మోహన్ రావు హాజరై పార్టీ అవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ పార్టీ సూచన మేరకు ఉదయం 8.30 గంటల నుండి 9.30 గంటల వరకు పోలింగ్ బూత్ లోని కార్తకర్తలందరు అల్పాహారాన్ని సేవించడం సంతోషంగా ఉందన్నారు. మే 13వ తేదీన జరుగబోయే మాల్కాజ్‌గిరి పార్లమెంట్ ఎన్నికల్లో విజయం సాధించే దిశగా కర్యకర్తలు ముందుకు సాగాలన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో సాధించిన ఓట్ల కంటే అత్యధిక ఓట్లు సాధించే దిశగా పయనించాలని సూచించారు. కేవలం మల్కాజ్‌గిరి పార్లమెంట్ పరిధిలోనే 6 లక్షల 92 వేల మంది కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకున్నారని ఈ సందర్భంగా గరికపాటి వివరించారు. నరేంద్ర మోడీ ప్రదానిగా ఉంటేనే శాంతి బద్రతలు ఉంటాయని ప్రజలంతా నమ్ముతున్నారని, రష్యా, ఉక్రేయిన్ దేశాల మధ్య యుద్ధం సమయంలో 8 రోజుల యుద్ధాన్ని ఆపి భారత విద్యార్ధులను కాపాడిన ఘనత నరేంద్ర మోడీదన్నారు. మల్కాజ్‌గిరి పార్లమెంట్ పరిధిలోని ఎల్బీనగర్ నియోజకవర్గం నుండే అత్యధిక మెజారిటీ సాధిస్తామన్నారు. అనంతరం అభ్యుదయ నగర్‌లో నిర్వహించిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో వనస్థలిపురం డివిజన్ బిజెపి అధ్యక్షులు నూతి శ్రీనివాస్, మధుకర్‌గౌడ్, బద్దం రాంరెడ్డి, కిరణ్ యాదవ్, బద్రరాజు, రాజ్‌కుమార్, వెంకట్‌రెడ్డి, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## నేను చేసిన పనులే స్వాగతం పలుకుతున్నాయి - కొండా

### సంక్షేమ పథకాల అమలులో కాంగ్రెస్ - కొండా



హైదరాబాద్, ఏప్రిల్ 6 2024: చేవెళ్ల పార్లమెంట్ పరిధిలో ఐదేళ్ల క్రితం వరకు నేను చేసిన అభివృఎద్ధి పనులే ఇప్పుడు నన్ను పలకరిస్తున్నాయన్నారు బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి. ప్రజా ఆశీర్వాద యాత్రలో భాగంగా వికారాబాద్ నియోజకవర్గంలోని మోమిన్ పేట్ మండలంలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. 2014 నుంచి 2019 వరకు తాను ఎంపీగా ఈ ప్రాంతంలో చేసిన అభివృఎద్ధి పనులు ఇప్పటికీ ప్రజలకు అందుబాటులో ఉన్నాయని అన్నారు. ఎంపీ ల్యాండ్స్ నిధుల ద్వారా చేవెళ్ల పరిధిలోని సుమారు 400 గ్రామాల్లో అనేక అభివృఎద్ధి పనులు చేపట్టానని ఆయన గుర్తు చేశారు. గత ఐదేళ్లలో ఇప్పటి ఎంపీ సామాన్య ప్రజలను పట్టించుకోలేదని కొండా విశ్వేశ్వర్ రెడ్డి విమర్శించారు. ఇక రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదలకు సంక్షేమ పథకాలను అందించడంలో పూర్తిగా విఫలమైందని ఆయన ఆరోపించారు. ప్రజా ఆశీర్వాద యాత్రలో భాగంగా గ్రామాల్లోకి వెళ్లిన తనను నిరుపేదలు, ముసలి వాళ్ళు, మహిళలు తమకు పెన్షన్ సరిగ్గా అందడం లేదని వాపోతున్నారని ఆయన చెప్పారు. కాంగ్రెస్ పార్టీ చెబుతున్న ఐదు గ్యారంటీలు, ఆరు గ్యారంటీలు ప్రజల పలిట చెంప దెబ్బలుగా మారాయని కొండా విశ్వేశ్వర్ రెడ్డి చేశారు. కేంద్రంలో మరోసారి నరేంద్ర మోడీ ప్రభుత్వం కొలువు తీరబోతోందని ఆయన భీమా వ్యక్తం చేశారు. మోమిన్ పేట్ మండలంలోని చంద్రాయన్ పల్లి, కోల్ కొండ, అమ్రాదికుర్దు, మేకవనంపల్లి, రాళ్లగుడిపల్లి, టేకులపల్లి, మల్లారెడ్డి గూడెంలో ప్రజా ఆశీర్వాద యాత్ర కొనసాగింది, ఇందులో బిజెపి నాయకులు, కార్యకర్తలు, బూత్ ఇన్చార్జీలు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు....

# ఇంటర్ కళాశాలలకు వేసవి సెలవులు ఇవ్వాలి

- ఎస్‌ఎఫ్ఐ డిమాండ్




మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 06)ః ప్రభుత్వం ఇంటర్ కాలేజీల విద్యార్థులకు వేసవి సెలవులు ప్రకటించిన కొన్ని కాలేజీలు యధావిధిగా కాలేజీలు నిర్వహిస్తున్నాయని,వాటిపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఎస్ ఎఫ్ ఐ డిమాండ్ చేసింది. మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఇంటర్మీడియట్ జిల్లా కార్యాలయం ముందు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో శనివారం ఇంటర్ కళాశాలలు వెంటనే వేసవి సెలవులు ఇవ్వాలని నిరసన కార్యక్రమం నిర్వహించి,సీనియర్ అసిస్టెంట్ నరసింహారెడ్డి కి ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి రాథోడ్ సంతోష్ మాట్లాడుతూ.... మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలో ఇంటర్మీడియట్ విద్యార్థిని,విద్యార్థులకు మార్చి 19వ, తేదీన పరీక్షలు పూర్తి కాగానే వేసవి సెలవులు మార్చి 31 నుంచి మే నెల 31వ, తేదీ వరకు సెలవులు ఇవ్వాలని ఇంటర్మీడియట్ అధికారులు సర్క్యులర్ విడుదల చేయడం జరిగిందని, కానీ ఇంటర్మీడియట్ కార్పొరేట్,ప్రైవేట్ కళాశాలలు సెలవులు ప్రకటించకుండా విద్యార్థిని, విద్యార్థులకు క్లాసులు నడుపుతున్నారు. ఇంటర్మీడియట్ అధికారులు వేసవి సెలవులు సర్క్యులర్ తుంగలో తొక్కేసిన కార్పొరేట్, ప్రైవేట్ ఇంటర్మీడియట్ కళాశాలల యజమాన్యలు మాకు సెలవులు ఇప్పించండి అని విద్యార్థులు అధికారుల కే స్వయంగా ఫోన్ చేస్తున్న పట్టించుకోకపోవడం సిగ్గుచేటు.జిల్లాలో శ్రీ చైతన్య,నారాయణ కార్పొరేట్,ప్రైవేటు కళాశాలలు యధావిధిగా తరగతి గదులు నిర్వహిస్తున్నాయి. ఎండలు విపరీతంగా పెరుగుతున్న తరుణంలో విద్యార్థులకు వేసవి సెలవు ఇవ్వాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేశారు. ఇంటర్మీడియట్ బోర్డు అధికారులు సర్క్యులర్ విడుదల చేసిన బేకాతరు చేస్తూ విద్యార్థులను తీవ్రంగా ఇబ్బంది పెడుతున్న కళాశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తుంది. అనేకసార్లు ఇంటర్మీడియట్ అధికారులకు ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ తరపునుంచి ఫోన్లు చేసి కళాశాలలు నడుపుతున్నారు విద్యార్థులకు సెలవు ఇప్పించండి అని పదే పదే చెప్పిన పట్టించుకోకపోవడం సిగ్గుచేటు. సీనియర్ అసిస్టెంట్ నరసింహారెడ్డి గారికి ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది.వేసవి సెలవులు ప్రకటించని కార్పొరేట్,ప్రైవేటు కళాశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ గా డిమాండ్ చేశారు. విద్యార్థినీ విద్యార్థులకు కార్పొరేట్, ప్రవేట్ ఇంటర్మీడియట్ నిర్బంధ విద్య నుంచి విద్యార్థులకు వేసవి సెలవులు ఇప్పించాలని ఇపించని తరుణంలో రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున పోరాటానికి రూపొందిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు అరుణ్ ,ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి అవినాష్, ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు శ్యామ్ రావు, ఎస్ఎఫ్ఐ నాయకులు మనీ కంట, అనుదీప్, శ్రీమన్, సాయి చరణ్, చింటూ, సాయిరాం, మిట్టు, గిరిధర్, పవన్, రాజేష్, చరణ్ నాయక్, ప్రభుచరణ్ ,సాత్విక్ అంజి తదితరులు పాల్గొన్నారు.

# జన జాతరకు తరలిన కాంగ్రెస్ శ్రేణులు



తుక్కుగూడకు బయలుదేరిన కాంగ్రెస్ శ్రేణులు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఎప్రిల్ 06)ః తుక్కుగూడ లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం తలపెట్టిన తెలంగాణ జన జాతర భారీ బహిరంగ సభకు మేడ్చల్ నియోజక వర్గం నుండి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీ ఎత్తున తరలి వెళ్లారు.సభకు వెళ్ళే వాహనాలకు కాంగ్రెస్ మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్ టిపిసిసి ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ పార్టీ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్రంలో ప్రజాపాలన కొనసాగుతుందని చెప్పారు. రాష్ట్రంలోని బడుగు బలహీన వర్గాల ప్రజల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ తోనే జరుగుతుందన్నారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన కొనసాగుతుందని పేర్కొన్నారు. కాగా తుక్కుగూడ సభలో కాంగ్రెస్ జాతీయ మేనిఫెస్టోను ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ విడుదల చేశారు.

జన జాతర సభకు మేడ్చల్ నియోజకవర్గం పరిధిలోని బోడుప్పల్, పీర్జాదిగూడ,జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్లు, మేడ్చల్,ఘట్కేసర్, నాగారం, దమ్మాయిగూడ,తుమకుంట,గుండ్ల పోచంపల్లి, ఘట్కేసర్, షామీర్పేట్, కీసర,మూడు చింతలపల్లి మండలాలకు చెందిన అధ్యక్ష, కార్యదర్శులు,ఏ, బి బ్లాక్ అధ్యక్షులు,సీనియర్ నాయకులు, యూత్ కాంగ్రెస్,మైనార్టీ సెల్, ఎస్సీ సెల్, ఎస్టీ సెల్, ఓబీసీ సెల్, మహిళా సేవాదళ్ లతో పాటు అనుబంధ సంఘాల నాయకులు,కార్యకర్తలు భారీ సంఖ్యలో ఘట్కేసర్ ఔటర్ రింగ్ రోడ్డు నుంచి తరలి వెళ్లారు.

# దేశం మొత్తం మోడీ వేవ్ నడుస్తుంది

- యువత మొత్తం బీజేపీ వైపు చూస్తున్నారు
- మరోసారి బీజేపీ గెలుపును ఎవరూ ఆపలేరు
- బీజేపీ చేవెళ్ల ఎంపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి
- ప్రజా ఆశీర్వద యాత్రలో భాగంగా వికారాబాద్ మండలంలో పర్యటించిన కొండా



సమావేశంలో మాట్లాడుతున్న కొండా విశ్వేశ్వర్ రెడ్డి.

వికారాబాద్,మేజర్‌న్యూస్(ఏప్రిల్06)ఃదేశంలో నరేంద్ర మోడీ వేవ్ నడుస్తుందని చేవెళ్ల బిజెపి ఎంపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు.ప్రజా ఆశీర్వాద యాత్రలో భాగంగా ఆయన శనివారం వికారాబాద్ మండలంలోని పులుమద్ది,నారాయణపూర్,అత్తెలి,మదన్ పల్లి, మైలర్ దేవరంపల్లి గ్రామాల్లో పర్యటించి గ్రామల్లో ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....... దేశంలో నరేంద్ర మోడీ హవా కొనసాగుతోందన్నారు. ముచ్చటగా మూడోసారి నరేంద్ర మోడీ ప్రధాని కాబోతున్నారని అన్నారు.రాష్ట్రంలో బీఆర్ఎస్ ఖాళీ అవుతుందని అందుకని ఆ పార్టీ నాయకులు ఇతర పార్టీలోకి వెళ్తున్నారని అన్నారు.యువకులంతా భారతీయ జనతా పార్టీ వైపు చూస్తున్నారని ఆయన తెలిపారు.మరోసారి దేశంలో బీజేపీ అధికారంలోకి వస్తుందని అన్నారు.చేవెళ్ల పార్లమెంట్‌లో కూడా తనను గెలిపించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కె.ఎస్.రత్నం,బిజెపి నాయకులు పాండు గౌడ్, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో ప్రజలు, యువకులు పాల్గొన్నారు.



మహిళలకు నమస్కరిస్తున్న కొండా.

# పేదలకు వరం ముఖ్యమంత్రి సహాయ నిధి

- లబ్ధిదారులకు చెక్కు అందజేసిన బిఆర్ఎస్ సీనియర్ నేత బైటింటి ఈశ్వర్ రెడ్డి



చెక్కును అందజేస్తున్న బైటింటి ఈశ్వర్ రెడ్డి

మేడిపల్లి మేజర్ న్యూస్ (ఏప్రిల్ 06)ః ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరంగా మారిందని పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ బి ఆర్ ఎస్ సీనియర్ నేత బైటింటి ఈశ్వర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థికంగా ఇబ్బందులు పడుతూ అనారోగ్యంతో బాధపడుతున్న పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తోందని,పేద మధ్య తరగతి ప్రజలకు ఆపత్కాలంలో ఆత్మబంధువుగా ముఖ్యమంత్రి సహాయ నిధి ఆదుకుంటుందని తెలిపారు. లబ్ధిదారుడు రమేష్ కి 25,500/ రూపాయల చెక్కును అందచేశారు.ఈ కార్యక్రమంలో ప్రతాప్ రెడ్డి,రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బాలికపై ఆటో డ్రైవర్ అత్యాచారం

మొదటిపేజీ తరువాయి...

పెళ్లికి వెళ్లాడు. బాలికను కలిసి ఇంటివద్ద దింపుతానని చెప్పి తన ఆటోలో ఎక్కించుకున్నాడు. ఐనెల్లి గ్రామ శివారులోని తన పొలం వద్దకు తీసుకెళ్లాడు. బాలికను చంపుతానని బెదిరించి అత్యాచారానికి పాల్పడ్డాడు. ఈ విషయం బాలిక ఎవరికైనా చెబుతుందేమో అని ఆమెను శుక్రవారం ఉదయం 5 గటలకు తాండూరు రైల్వే స్టేషన్ లో ట్రైన్ ఎక్కించాడు. జరిగిన విషయాన్ని బాలిక తన అమ్మకు, అమ్మమ్మకు తెలిపింది. దీంతో బాలిక తల్లి ఫిర్యాదు చేయగా అంబేష్ ను అదుపులోకి తీసుకోవడం జరిగిందని ఎస్ఐ విఠల్ రెడ్డి తెలిపారు. తాండూరు రూరల్ సీఐ అశోక్ కుమార్ ఆద్వర్యంలో నిందితుడు అంబేష్ను రిమాండుకు తరలించినట్లు ఎస్ఐ తెలిపారు.

## ప్రజలకు తాగు నీటి సరఫరాలో
# ఇబ్బందులు లేకుండా చూడాలి

మండల సర్వసభ సమావేశంలో ఎంపీపీ ఎల్లుభాయి



శామీర్‌పేట, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 06) :మండల ప్రజలకు తాగు నీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని షామిర్ పేట మండల ఎంపిపి దాసరి ఎల్లు భాయి బాబు అన్నారు.శామీర్‌పేట మండల ప్రజా పరిషత్ సర్వ సభ సమావేశం శనివారం ఎంపీపీ ఏల్లుబాయి బాబు అధ్యక్షతనలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో.. ముఖ్యంగా తాగునీటి సరఫరాలో ప్రజలకు ఏలాంటి ఇబ్బంది రాకుండా చూడవలసిందిగా,ఈ విషయంలో అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజా ప్రతినిధులు తెలిపారు. మిషన్ భగీరథ విషయంలో డిఈఈ అర్చన మాట్లాడుతూ.. అధికారులు పైప్ లైన్ ప్రాబ్లం పగిలిపోయిన వెంటనే సంబంధిత అధికారులు స్థానిక కార్యదర్శులు తక్షణమే చర్యలు తీసుకొని తర్వాత అయినా బిల్లులు పాస్ చేసుకోవచ్చు అని తెలిపారు. అలియాబాద్ గ్రామపంచాయతీ పరిధిలో అక్రమంగా నిర్మాణాలు జరుగుతున్నాయని వాటిపైన చర్యలు తీసుకోకుండా నోటీసులు జారీ చేస్తే ఎదుటివారు కోర్టుకెళ్లి స్టే తీసుకురావడం ఇవన్నీ ఒక ప్లాన్ జరుగుతున్నాయని అలియాబాద్ ఎంపీటీసీ గూడూరు అశోక్ సభలో నిలదీశారు. అది అక్రమ భవతి దాని తీసేయాలని ప్రజలకు ఇబ్బందికరంగా మారకుండా చూడవలసిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, ఎమ్మార్వో, జడ్పిటిసి, వైస్ ఎంపీపీ, అధికారులు స్పెషల్ ఆఫీసర్స్, కార్యదర్శులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ జన జాతర సభ జైత్ర యాత్రకు నాంది : సత్యం శ్రీరంగం



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : రానున్న లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరవున పోటీ చేస్తన్న అభ్యర్థుల విజయమే లక్ష్యంగా తుక్కుగూడ జన జాతర భారీ బహిరంగ సభను విజయవంతం చేయుటకు కూకట్ పల్లి నియోజకవర్గం బాలాజీ నగర్ డివిజన్ కైతలవూర్ నుంచి కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సుమారు 100 బస్సులకు కూకట్ పల్లి నియోజకవర్గ కో ఆర్డినేటర్ కోటంరెడ్డి వినయ్ రెడ్డి, నియోజకవర్గ ఇంచార్జి బండి రమేష్, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, బ్లాక్ అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, మహిళా అధ్యక్షులు, కార్యకర్తలు వెయ్యి మందికి పైగా భారీ ఎత్తున తరలి వెళ్లారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ ఈ సభలో భారత కాంగ్రెస్ రూపొందించిన ఎన్నికల పాంచ్ న్యాయ్ గ్యారంటీలకు సంబంధించి మేనిఫెస్టో తెలుగు ప్రతిని విడుదల చేయడంతో పాటు కేంద్రంలో ఇండియా కూటమి అధికారంలోకి వస్తే చేపట్టబోయే అభివృఎద్ధి పనుల కార్యాచరణను ప్రకటించారన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ దేశ ప్రజలకు ఇచ్చే భరోసా ను ఈ వేదిక నుంచే కాంగ్రెస్ అధినాయకత్వం విడుదల చేయడం హర్షణీయమని అన్నారు. పార్లమెంటు ఎన్నికలకు ముందు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ సభకు లక్షలాదిగా తరలివచ్చి సభను విజయవంతం చేశారన్నారు. ఎన్నికల మేనిఫెస్టో విడుదల సందర్భంగా నిర్వహిస్తున్న బహిరంగ సభకు దేశం ఆశ్చర్యపోయేలా గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు సమావేశాలు నిర్వహించుకొని కాంగ్రెస్ శ్రేణులు అంతా కదం తొక్కుతూ పెద్ద ఎత్తున తరలి వచ్చి బహిరంగ సభను విజయవంతం చేశారన్నారు. మన దేశ భవిష్యత్తుకు ఈ ప్రాంత అభివృఎద్ధికి కీలకమైన లోక్ సభ ఎన్నికలకు తెలంగాణ గడ్డమీద నుంచి జాతీయ కాంగ్రెస్ పార్టీ జంగ్ సైరన్ మోగించనుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కూకట్ పల్లి నియోజకవర్గ బ్లాక్ అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, మహిళా అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ మరియు నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# హస్తినాపురం నాగార్జునలో ఘనంగా కాన్వకేషన్ డే

, ఎల్బీనగర్– ఏప్రియల్ 6: సాగర్ రోడ్డు హస్తినావురం సెంట్రల్ కాలనీలోని నాగార్జున మోడల్ స్కూల్ లో శనివారం మాంటిస్సోరి విద్యార్థులకు కాన్వకేషన్ డే ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు నల్లగౌనులతో విశేషంగా ఆకట్టుకున్నారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృ ఎతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న నాగార్జున విద్యా సంస్థల చైర్మన్ గుమ్మకొండ విఠల్ రెడ్డి మాట్లాడుతూ చిన్నారులకు పాఠశాల పట్ల మక్కువ పెరగడానికి తమ పాఠశాలలో పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. విశాలమైన ఇండోర్ మరియు ఔట్ డోర్ ప్లే గ్రౌండ్ల తో పాటు స్విమ్మింగ్ పూల్ ఏర్పాటు చేసి చిన్నారుల మానసిక వికాసంతో పాటు శారీరక వికాసానికి కృఎషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. చిన్నారుల గ్రహణ శక్తిని పెంపొందించడానికి ఆడియో విజువల్ తరగతి గదులు ఏర్పాటు చేసినట్లు విఠల్ రెడ్డి తెలిపారు.కార్యక్రమంలో నాగార్జున విద్యా సంస్థల వైస్ చైర్ పర్సన్ గుమ్మకొండ రజనీ విఠల్ రెడ్డి, పాఠశాల ప్రిన్సిపాల్ విజయ్ కుమార్ రావు, ఇన్చార్జులు



సవిత, వుష్పలత, అరుణ, దివ్య, ప్రియాంక, ఉష్రశీ, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు, అధిక సంఖ్యలో విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# చంపాపేట్‌లో ఘనంగా బిజెపి 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



కర్మన్ ఘాట్,మేజర్ న్యూస్ : భారతీయ జనతా పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఎల్బీనగర్ నియోజకవర్గం చంపాపేట్ డివిజన్ పరిధిలో చంపాపేట్ చౌరస్తా, చంపాపేట్ గాంధీ విగ్రహం, కర్మన్ ఘాట్ విలేజ్, లో ఏర్పాటు చేసిన ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో –బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బిజెపి చంపాపేట్ డివిజన్ కార్పొరేటర్ వంగా మధుసూదన్ రెడ్డి నాయకులు, కార్యకర్తలతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో రానున్న రోజుల్లో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వస్తుందని, రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో ప్రజలంతా భారతీయ జనతా పార్టీ వైవు చూస్తున్నారు అని అన్నారు. అన్ని పార్లమెంటు నియోజకవర్గ ప్రజలు బిజెపి అభ్యర్థికి ఓటు వేసి ఎంపీగా గెలిపిస్తానే దేశంలో మళ్లీ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పగ్గాలు పట్టడం ఖాయమన్నారు.మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి ఈటల రాజేందర్ ని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న చంపపేట్ డివిజన అధ్యక్షులు పోరెడ్డి రవీందర్ రెడ్డి ,బిజెపి సీనియర్ నాయకులు సద్ది సందీప్ రెడ్డి, లింగాల దశరథ గౌడ్, పాశం శ్రీశైలం, యోగిరాజ్, రాజేష్, ప్రదీప్, శ్రీనివాస్ నాయుడు, సిల్వర్ అనిల్, సుశీల్, శ్రావణ్, రాంవురం శ్రీనివాస్, భానుక రమేష్, ముత్యాల వీరారెడ్డి, శ్రీకాంత్, కృఎపాకర్ రెడ్డి, నారాయణరెడ్డి, అంజి, కళ్యాణ్, శ్రీధర్ గౌడ్, వేణు గౌడ్, బసంత్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# సందెల సంధ్యకు డిపార్ట్‌మెంట్ ఆఫ్ బయోటెక్నాలజీలో జేఎన్టీయూహెచ్ యూనివర్సిటీ డాక్టరేట్ డిగ్రీ ప్రదానం



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : జేఎన్టీయూ యూనివర్సిటీలో బయోటెక్నాలజీ డిపార్ట్మెంట్లో సందెల సంధ్య ప్రొఫెసర్ అర్చన గిరి పర్యవేక్షణలో బయోటెక్నాలజికల్ ఇంటర్వెన్షన్స్ ఫర్ ఎనాహాన్సడ్ ప్రొడక్షన్ ఆఫ్ కర్క్యుమనైడ్స్ ఫ్రమ్ హైరీ రూట్ కల్చర్స్ ఆఫ్ కర్కుమా లోంగా లిన్ అనే అంశంపై చేసిన పరిశో ధన గ్రంథానికి యూనివర్సిటీ డాక్టరేట్ ను ప్రదానం చేసిం ది. బయోటె క్నాలజీ యొక్క సాంకేతిక పరిజ్ఞానం ద్వారా ప్రపంచ వ్యాప్తంగా పసువును దివ్య ఔషధంగా ఉపయోగించే క ర్కు మ వ నా య ుడ్స్ ఉత్పత్తి మెరుగ్గా పొందడానికి తన పరిశోధన గ్రంథం ఉపయోగపడు తుందని తెలిపారు. తన ప్రాథమిక విద్యాభ్యాసం ప్రభుత్వ పాఠశాలలో పూర్తి చేసి, రాష్ట్ర ప్రభుత్వం నిర్వహి ంచిన గురుకుల ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణులై పదవ తరగతి వరకు సూర్యాపేట గురుకుల పాఠశాల, ఇంటర్మీడియట్ నల్గొండ లోని గురుకుల కళాశాలలో, ఉస్మాని యా యూనివర్సిటీ అనుబంధ కళాశాల స్టాన్ ఫోర్డ్ ఉమెన్స్ డిగ్రీ కళాశాలలో డిగ్రీ మరియు పోస్ట్ గ్రాడ్యుయేషన్ కాకతీయ కళాశాలలో పూర్తి చేసింది. యూనివర్సిటీ గ్రాంట్స్ కమీషన్ యొక్క పరిశోధన గ్రాంట్స్ కు దరఖాస్తు చేయగా తన ప్రతిభను గుర్తించి అకాడమిక్ మెరిట్ ఆధారంగా రాజీవ్ గాంధీ నేషనల్ ఫెలోషివ్కు ఎంపికై జేయన్టీయుహెచ్ యూనివర్సిటీలో పరిశోధన ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణులై జూనియర్ రిసెర్చ్ ఫెలోషిప్ మరియు సీనియర్ రిసెర్చ్ ఫెలోషిప్ లను పూర్తిచేసి పలు జాతీయ అంతర్జాతీయ పబ్లికేషన్స్ కాన్ఫరెన్స్ లలో తమ పరిశోధన పత్రాలు సమర్పించారు. చిన్నప్పటి పట్టుదల, క్రమశిక్షణ, చదువుపై మక్కువతో అనుక్షణం కష్టపడి చదువుకుని తన కుటుంబ సభ్యుల ప్రోత్సాహంతో వెనకడుగు వేయకుండా డాక్టరేట్ పొందారు. ప్రస్తుతం జేయన్టీయుహెచ్ యూనివర్సిటీలో అతిథి అధ్యాపకు లుగా విధులను నిర్వహిస్తున్నారు. డాక్టోరల్ డిగ్రీ పొందిన సందర్భంగా తమ కుటుంబ సభ్యులు, యూని వర్సిటీ ఆచార్యులు , అధికారులు, సహచర అధ్యాపకులు, విద్యార్థి నాయకులు, పరిశోధన విద్యార్థులు, మిత్రులు, పలువురు ఉద్యోగులు, విద్యార్థినివిద్యార్థులు శుభాకాంక్షలు తెలిపారు.

# బీజేపీ కార్యకర్తలతో టిఫెన్ బైటక్ ఆత్మీయ సమావేశం

## భారతీయ జనతా పార్టీ 44 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జుబ్లీహిల్స్ లో పలు ప్రాంతాల్లో ఆత్మీయ సమావేశాలు



జుబ్లీహిల్స్: మేజర్ న్యూస్: బీజేపీ కార్యకర్తలతో టిఫెన్ బైటక్ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. భారతీయ జనతా పార్టీ 44 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శనివారం జుబ్లీహిల్స్ నియోజకవర్గం పరిధిలో శ్రీనగర్ కాలనీ డివిజన్ బూత్ నెంబర్ 256,257 పరిధిలో మహిళా సమాజం పోలింగ్ స్టేషన్ సమన్వయకర్తలు జాతీయ మహిళ మోర్చా ఎగ్జిక్యూటివ్ మెంబెర్ డా.పద్మ వీరపనేని, సీనియర్ నాయకులు బంగారు ప్రశాంత్ అధ్వర్యంలో పార్టీ జెండాను ఆవిష్కరన నిర్వహించారు. రాష్ట పార్టీ పిలువు మేరకు పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి (టిఫిన్ బైటేక్) ఆత్మీయ సమావేశం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర బీజేపీ జనరల్ సెక్రటరీ బంగారు శృఎతి విశిష్ట అతిథిగా హాజరయ్యారు.

# చలో తుక్కుగూడ

## వాహనాలకు జెండా ఊపి ప్రారంభించిన మధుయాష్కి గౌడ్



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :తుక్కుగూడలోని రాజీవ్ గాంధీ ప్రాంగణంలో కాంగ్రెస్ పార్టీ నిర్వహిస్తున్న జన జాతర బహిరంగ సభకు టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, ఎల్బీనగర్ కాంగ్రెస్ ఇంచార్జి మధు యాష్కిగౌడ్ ఆధ్వర్యంలో ఎల్బీనగర్ నియోజకవర్గం నుంచి భారీగా జనాల తరలింపు జరిగినది. మన్సూరాబాద్, నందనవనం, మంద మల్లమ్మ చౌరస్తా తదితర ప్రాంతాల నుంచి తరలుతున్న వాహనాలకు మధుయాష్కి గౌడ్ జెండా ఊపి ప్రారంభించారు. దేశంలోని అన్ని వర్గాలకు న్యాయం చేయాలన్న లక్ష్యంతో పంచ న్యాయం పేరుతో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో విడుదల చేస్తుందన్నారు. మహిళలు, యువత, కార్మికులు, రైతులకు న్యాయం చేయా లన్నదే కాంగ్రెస్ పార్టీ ప్రధాన అంశాలన్నారు.

# గద్దె విజయ్‌నేత సేవా కార్యక్రమాలు హర్షణీయం

## చలివేంద్రం ప్రారంభోత్సవంలో దుబాయ్ రాజన్న



వనస్థలిపురం,మేజర్న్యూస్ః సమాజ హితం కోరుతు సామాజిక సేవా కార్యక్ర మాలు నిర్వహిస్తు సామాజిక కార్యకర్తగా పేరు తెచ్చు చున్న గద్దె విజయ్‌నేత సేవా కా ర్య క్ర మా లు హర్షణీయమని, విజయ్‌నే తను స్పూర్తిగా తీసుకొని నేటి యువత సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొనాల్సిన అవసరం ఎంతైనా ఉందని బ్యాంక్ కాలనీ నాయకులు దుబాయ్ రాజన్న అన్నారు. బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని బ్యాంక్ కాలనీ సాయిబాబా టెంపుల్ ఆవరణలో గద్దె విజయ్‌నేత ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని దుబాయ్ రాజు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. మొదటి రోజు మజ్జిగతో చలి వేంద్రాన్ని ప్రారంభించిన దుబాయ్ రాజు మాట్లాడుతూ పేదలకు వస్త్రాల పంపిణీ చేయడంతో పాటు, ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్న విజయ్ నేత అభినందనీయులన్నారు. కార్యక్రమంలో కాలనీ పెద్దలు జాగృతి అభ్యుదయ సంఘం చైర్మన్ భావన శ్రీనివాస్, కాలనీ వైస్ ప్రసిడెంట్ జి. శేఖర్, జనరల్ సెక్రటరీ ఎస్. రవికుమార్, ఉపేందర్, ఉదయ్, మారుతమ్మ, సంతోష్, కార్పెంటర్ శ్రీను, మల్లేష్, హనుమంతరావు, శ్రీకాంత్‌రెడ్డి, మనోహర్, సూర్యకుమారి, శేఖర్, ఉపేందర్, విల్సన్, ఉదయ్, రామకోటి, రవీందర్ గుప్తా, దుర్గేష్, రవి, బిక్షమయ్య, రిషి, శ్రీకాంత్, శ్రీ రాములుగౌడ్, జిమ్ రాజు, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటి సరఫరాలో ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలి

● మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రత్యేక అధికారిణి విజయేంద్ర




సమావేశంలో మాట్లాడుతున్న మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రత్యేక అధికారిణి విజయేంద్ర

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 06)ః తాగునీటి సరఫరాలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కార్యాచరణ ప్రణాళికా చేపట్టాలని, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాకు ప్రత్యేక అధికారిగా నియమితులైన రాష్ట్ర రవాణా, రోడ్లు మరియు భవనముల శాఖ, స్పెషల్ సెక్రెటరీ విజయేంద్ర అధికారులకు సూచించారు. శనివారం వి సి మీటింగ్ హాల్ సమావేశ మందిరంలో ప్రత్యేక అధికారి విజయేంద్ర, జిల్లా కలెక్టర్ గౌతమ్ తో కలిసి తాగునీటి సరఫరా పై మున్సిపల్ కమిషనర్లు, మండల ప్రత్యేక అధికారులు, మిషన్ భగీరథ, ఆర్.డబ్ల్యు.ఎస్ ఇంజినీర్లు, ఎంపీడీఓలతో సమీక్ష నిర్వహించారు. ముందుగా క్షేత్ర స్థాయిలో తాగునీటి సరఫరా పరిస్థితి గురించి సంబంధిత అధికారులు స్పెషల్ ఆఫీసర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి విజయేంద్ర మాట్లాడుతూ... ప్రస్తుత పరిస్థితుల్లో తాగునీటి సరఫరా అంశం అత్యంత కీలకమైనదని, దీనిని దృష్టిలో పెట్టుకుని తాగునీటి సరఫరా తీరును ప్రతి రోజూ క్షేత్రస్థాయిలో పకడ్బందీగా పర్యవేక్షించాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపైన ఉందని తెలిపారు. ఎక్కడైనా నీటి ఎద్దడి తలెత్తితే వెంటనే యుద్ధ ప్రాతిపదికన ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని తెలిపారు. అవసరమైన చోట చేతి పంపులు, బోరు మోటార్లు, పైప్ లైన్ల మరమ్మతులు వంటివి సకాలంలో చేపట్టి నీటి సరఫరాను పునరుద్ధరించాలన్నారు. అందుబాటులో ఉన్న అన్ని వనరులను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని, నీటి ఎద్దడి కారణంగా ప్రజలు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకూడదన్నారు. అవసరం ఉన్నా దగ్గర ట్యాంకర్లను వినియోగించాలని తెలిపారు. మున్సిపల్ కార్యాలయాలకు, వాటర్ వర్క్స్, గ్రామ పంచాయతీ పరిధిలో, మున్సిపల్ పరిధిలో టోల్ ఫ్రీ, కాల్ సెంటర్ నెంబర్లు ప్రతి ఒక్కరికీ తెలిసేలా ఏర్పాటు చేయాలని సూచించారు. జిల్లాలోని మండలాల పరిధిలో గల నివాస ప్రాంతాలకు సరిపడా నీటి నిలువలు అందుబాటులో ఉన్నాయా లేదా అన్న అంశం మీ అందరికీ అవగాహన ఉండాలని, అవగాహన ఉంటే సమస్యలు తలెత్తినప్పుడు వెంటనే పరిష్కరించడాని వీలవుతుందని అన్నారు. మండల ప్రత్యేక అధికారులతో పాటు తహసీల్దార్లు, ఎంపిడిఓలు క్షేత్ర స్థాయిలో నీటి సరఫరా తీరును అనునిత్యం పర్యవేక్షణ జరపాలని సూచించారు. స్పెషల్ ఆఫీసర్లు క్రమం తప్పకుండా సమీక్షలు నిర్వహిస్తూ, ఎక్కడైనా లోపాలు గమనించిన వెంటనే వాటిని సరిదిద్దాలని, తాగునీటి వ్యవస్థకు ఇబ్బంది తలెత్తకుండా అనుక్షణం అప్రమత్తంగా వ్యవహరించాలని మార్గనిర్దేశం చేశారు. ముఖ్యంగా మిషన్ భగీరథ ద్వారా పూర్తి స్థాయిలో నిర్ణీత పరిమాణంలో నీటి సరఫరా జరుగుతోందా లేదా అన్నది మండల అధికారులు, గ్రామ పంచాయతీల కార్యదర్శులు సరి చూసుకోవాలని అన్నారు. సంబంధిత శాఖల అధికారులు పరస్పరం సమన్వయంతో పని చేస్తూ ప్రస్తుత వేసవిలో ఏ ఒక్క నివాస ప్రాంతంలోనూ నీటి సమస్య రాకుండా నిబద్ధతతో పని చేయాలని సూచించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటివరకు జిల్లాలో ఎలాంటి నీటి కొరత లేదని అన్నారు . వేసవి కాలంలో నీటి వినియోగం పెరిగి త్రాగునీటి వనరులు తగ్గిపోతాయని, ప్రజా అవసరాలను దృష్టిలో పెట్టుకొని ప్రజలకు త్రాగునీటి సమస్య రాకుండా కార్యచరణ ప్రణాళిక రూపొందించుకొని జిల్లా, మండల, గ్రామస్థాయి అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించమన్నారు. జిల్లాలో తాగునీటి సరఫరా పర్యవేక్షణకై జిల్లా అధికారులను మండల స్పెషల్ ఆఫీసర్లుగా నియమించడం జరిగిందన్నారు. జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కడైనా తాగునీటి ఎద్దడి ఏర్పడితే నీటి సమస్యను పరిష్కరించడం కోసం జిల్లా పంచాయతీ కార్యాలయంలో కాల్ సెంటర్ లో టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అవసరం అయితే టాంకర్స్ ద్వారా కూడా నీటిని అందించడం జరుగుతుందనీ తెలిపారు.మున్సిపల్ పరిధిలో మున్సిపల్ కమిషనర్లు, గ్రామాలలో గ్రామ పంచాయతీల కార్యదర్శులు పర్యవేక్షణ జరిపేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలోని నివాస ప్రాంతాలలో నీటి కొరతను గుర్తించి ప్రత్యామ్నాయ చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అంతేకాకుండా ఎక్కడ నీటి సరఫరాకు ఆటంకాలు ఏర్పడకుండా ముందస్తు జాగ్రత్తలు చేపడుతున్నామని, అవసరమైన చోట బోరు మోటార్లు, హ్యాండ్ పంపులు, ఇతర తాగునీటి వనరులకు మరమ్మతు పనులు జరిపిస్తామని అన్నారు. జిల్లా స్థాయి అధికారులు మారుమూల ప్రాంతాలను సైతం సందర్శిస్తూ నీటి సరఫరా తీరుతెన్నుల గురించి వారి ద్వారా క్షేత్ర స్థాయిలో వాస్తవ పరిస్థితిని తెలుసుకోవాలని సూచించారు. ప్రస్తుత వేసవి సీజన్ దృష్ట్యా మున్సిపల్ కమిషనర్లు, మిషన్ భగీరథ, ఆర్.డబ్ల్యు.ఎస్ అధికారులు, ఎంపిడిఓలు సమన్వయంతో, సమిష్టిగా పని చేయాలని అన్నారు. నీటి కొరత ఏర్పడకుండా చేపడుతున్న చర్యలు ప్రజలకు తెలిసేలా చేయాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్య, జిల్లా పరిషత్ సీఈఓ దిలీప్ కుమార్, డీపీఓ వెంకటయ్య, డీఆర్డీఏ పిడి సాంబశివరావు, మున్సిపల్ కమిషనర్లు, వాటర్ వర్క్స్ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# నేడు తాండూరులో మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

● హాజరుకానున్న మంత్రి సబితారెడ్డి, ఎంపీ అభ్యర్థి కాసాని

● మండల కో ఆప్షన్ సభ్యులు అబ్దుల్ రజాక్



బషీరాబాద్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 06)ఃనేడు తాండూరు పట్టణంలోని క్లాసిక్ గార్డెన్‌లో తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసినట్లు మండల కో ఆప్షన్ సభ్యులు అబ్దుల్ రజాక్ తెలిపారు. ముస్లిం సోదరుల పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని నేడు ఇఫ్తార్ విందు ఇస్తున్నారని తెలిపారు.ఇఫ్తార్ విందుకు రాష్ట్ర మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి, చేవేళ్ల ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ హాజరవుతారని తెలిపారు.కావున మండలంలోని అయా గ్రామంలో ఉన్న ముస్లిం సోదరులు విందుకు హాజరుకావాలని కోరారు.

# దోమల నివారణకు చర్యలు

– పోచారం మున్సిపల్ ఛైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి



ఆయిల్ బాల్స్ వేసే కార్యక్రమాన్ని పర్యావేక్షిస్తున్న ఛైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(ఏప్రిల్ 06) : ప్రజలు వ్యాధుల బారిన పడకుండా దోమల నివారణకు మున్సిపాలిటీ కావాల్సిన చర్యలు చేపడుతుందని పోచారం మున్సిపల్ ఛైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి అన్నారు. పోచారం మున్సిపాలిటీ పరిధిలోని అన్నోజిగూడ మిరాలను కుంట, బంధం కుంటలలో శనివారం దోమల నివారణకు ఆయిల్ బాల్స్ వేసే కార్యక్రమాన్ని ఛైర్మన్ పర్యావేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దోమలతో డెంగ్యూ, మలేరియా తదితర వ్యాధులు వచ్చే అవకాశాలు ఉంటాయని, ప్రజలు ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకునే విధంగా కృషి చేయాలి, దోమల నివారణకు మున్సిపాలిటీ నుండి కావాల్సిన అన్ని చర్యలు చేపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ సూపర్ వైజర్ గాంధారి అశోక్, వాటర్ మెన్ శ్రీనివాస్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ



దోమ, మేజర్‌న్యూస్ (ఎప్రిల్ 06)ః దోమ మండల కేంద్రంలో రైతు వేదిక నందు, వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు నూతనంగా ఏర్పాటైన అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఛైర్మన్ లకు అవగాహన సదస్సులు ను ఏర్పాటు చేశారు. ఈ సమావేశం లో ఎంపీడీఓ మహేష్ బాబు, స్పెషల్ ఆఫీసర్ హనుమంత రావ్ మండల విద్యాధికారి హరించంద్ర నూతనంగా ఏర్పాటు అయిన అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీలను కొత్త అకౌంట్ ఓపెన్ చేయడం వారి విధులు బాధ్యతలు ఎలా ఉంటాయి వారు పాఠశాల బలోపేతం చేయడానికి ఎలా కృషి చేయాలి పాఠశాలలో సదుపాయాల కల్పన బాలికల మరుగుదొడ్లు ,డ్రింకింగ్ వాటర్ ,మైనర్ మేజర్ రేపేర్స్, ఎలక్ట్రిసిటీ, శానిటేషన్, సోలార్ సిస్టం ,సివిల్ డ్రెస్ స్టిక్చింగ్ పాఠశాలలకు కావాల్సిన వసతులకు కావాల్సిన బడ్జెట్స్ ను రూపొందించడం తదితర అంశాలను చర్చించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి సోమలింగం మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు జ్యోతి మేడం కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వెంకట్,లాల్య నాయక్ , రాములు, శ్రీనివాస్ వివిధపాఠశాలల స్కూల్ ఛైర్మన్ లు లు ఏపీఎం ,సీసీ లుఏం ఆర్ సి సిబ్బంది పాల్గొన్నారు.

# తాండూరు నుండి జన జాతరకు ధూమ్ ధాంగా బయలు దేరిన నేతలు

● కార్యకర్తలతో కలిసి వెళ్లిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి



జన జాతరకు బయలు దేరిన ఎమ్మెల్యే

తాండూరు మేజర్ న్యూస్ (ఏప్రిల్ 06)ః రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం తుక్కు గూడ లో శనివారం నాడు జరిగిన కాంగ్రెస్ పార్టీ జన జాతర సభకు తాండూరు ప్రాంతం నుంచి కాంగ్రెస్ పార్టీ కి చెందిన నేతలు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో బయలు దేరి వెళ్ళారు. తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అధ్వర్యంలో వివిధ మండలాల నుంచి పెద్ద సంఖ్యలో నేతలు కార్యకర్తలు తాండూరు చేరుకొని తుక్కు గూడ కు బయలు దేరారు కాంగ్రెస్ శ్రేణులతో కలసి ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి బస్‌లల్లో బయలు దేరారు. తాండూరు పట్టణ సమీపంలోని హైదరాబాద్ రోడ్ మార్గంలో గల ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం దగ్గర ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి జెండా ఊపి బస్ లను జన జాతర కు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతూ.. జన జాతర సభకు బయలు దేరాడనికి పెద్ద సంఖ్యలో వచ్చిన పార్టీ శ్రేణులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు ధార సింగ్, మున్సిపల్ ఛైర్మన్ స్వప్న, నేతలు రవి గౌడ్, సురేందర్ రెడ్డి, గోపాల్ రెడ్డి, అబిబ్ లాల, ప్రభాకర్ గౌడ్ ' పర్మిల, మాధవి, తొ పాటు వివిధ మండలాల కు చెందిన నేతలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తుక్కుగూడ జన జాతర సభకు తరలిన కాంగ్రెస్ శ్రేణులు

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (ఏప్రిల్ 06)ః
తుక్కుగూడ పట్టణ కేంద్రంలోని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జన జాతర సభకు కుల్కచర్ల మండలం నుండి కాంగ్రెస్ శ్రేణులు భారీగా బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బిఎస్ ఆంజనేయులు మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్ర పార్లమెంటు అన్ని స్థానాలలో కాంగ్రెస్ క్లీన్ స్విప్ చేసి కేంద్రంలో రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమేనని పేర్కొన్నారు. జన జాతర సభకు మండల వ్యాప్తంగా అయా గ్రామాల కార్యకర్తలు అధిక సంఖ్యలో బయలు దేరి వెళ్లారు.



తుక్కుగూడ సభకు తరలి వెళ్తున్న కాంగ్రెస్ నాయకులు.

## గంధం పృథ్వి ఆధ్వర్యంలో ఘనంగా సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి జన్మదిన వేడుకలు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ ; మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి జన్మదిన సందర్భంగా ఆశ్రయ అనాధ శరణాలయంలో నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు గంధం పృథ్వి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశ్రమంలో కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వృద్ధులకు చిన్న పిల్లలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వెంకటేశం, రమేష్, ఆంజనేయులు చౌదరి , సందీప్, రమాకాంత్, పూర్ణ , కరుణాకర్ తదితరు పాల్గొన్నారు.

## పెళ్లి ప్రతి ఒక్కరి జీవితంలో ముఖ్యమైన ఘట్టం సీనియర్ జర్నలిస్టు కట్టెల నర్సింగ్ రావు



నల్లకుంట, మేజర్ న్యూస్: పెళ్లి ప్రతి ఒక్కరి జీవితంలో ముఖ్యమైన ఘట్టం, రెండు జీవితాలను పవిత్ర బంధంతో ముడి వేయడానికి జరిగే ఈ క్రతువు అపురూపం, దీన్ని ఓ సంప్రదాయంగా, సంస్కారంగా చెప్పింది వేదం అని సీనియర్ జర్నలిస్టు కట్టెల నర్సింగ్ రావు పటేల్ వివరించారు.పోగుల మల్లేష్ ,సూర్య కళ ల మనుమరాలు,మంద రాజు,సరిత ల పుత్రిక లిఖిత (సౌమ్య) వివాహం హరికృష్ణ తో హైదరాబాద్ లో వైభవంగా జరిగింది.ఈ పెళ్లి కి సీనియర్ జర్నలిస్టు కట్టెల నర్సింగ్ రావు పటేల్ కుటుంబ సమేతంగా హాజరాయి నూతన వధూవరులను అక్షింతలతో ఆశీర్వదించారు.ఈ సందర్భంగా కట్టెల నర్సింగ్ రావు మాట్లాడుతూ దంపతులయ్యే జంటతో చేయించే ప్రతి కార్యానికి ఓ అర్థముందాని తెలిపారు.ఈ సమయంలో చెప్పే ప్రతి మంత్రానికి పరమార్థముందాని కట్టెల నర్సింగ్ రావు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు నగర ప్రముఖులు, పెద్ద సంఖ్యలో బంధు మిత్రులు పాల్గొన్నారు.

## కళ్యాణ్ జ్యువెలర్స్ ఉగాది ఆభరణాలను ఆవిష్కరించిన మీనాక్షి చౌదరి



హైదరాబాద్ మేజర్ న్యూస్ : హైదరాబాద్ పంజాగుట్ట లోని కళ్యాణ్ జ్యువెలర్స్ షోరూమ్ లో జరిగిన ఉగాది వేడుకలలో నటి మరియు మాజీ మిస్ ఇండియా రన్నరప్ మీనాకి చౌదరి, పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా క్యూరేటెడ్ ఉగాది ఆభరణాలను ఆవిష్కరించారు. పండుగ సీజన్ పూర్తి స్వింగ్లో ఉండటంతో, మీనాకి చౌదరి నిస్సందేహంగా ఈవెంట్ కు అదనపు గ్లామర్ను జోడించారు. తన అభిమానులు మరియు కళ్యాణ్ జ్యువెలర్స్ యొక్క పోషకులు అయిన వినియోగదారులతో ఒక ప్రత్యేకమైన మీట్ గ్రేట్ సెషన్లో. ఆమె దత్తత తీసుకున్న హైదరాబాద్ లో ఉగాది వేడుకల గురించి తన భావాలను పంచుకున్నారు. సాంప్రదాయ భారతీయ ఆభరణాల పట్ల మీనాక్షికి ఉన్న అభిమానం మరియు తేలికపాటి వజ్ర నగలపై ఆమె మక్కువ ఈ పరస్పర చర్చలో ప్రముఖంగా ఉన్నాయి. అలాగే టాలీవుడ్లో లో పనిచేసిన తన అనుభవాల గురించి కూడా ఈ సందర్భంగా ఆమె చెప్పింది. కొత్త ఉగాది ఆభరణాలను అన్వేషించాలని చూస్తున్న వినియోగదారులు కళ్యాణ్ జ్యువెలర్స్ నుండి అద్భుతమైన ఆఫర్లను పొందవచ్చు. ఈ సీజన్లో బ్రాండ్ అన్ని ఉత్పత్తులపై మేకింగ్ ఛార్జీలపై 25% తగ్గింపును ప్రకటించింది.

## ఉచితంగా మజ్జిగ పంపిణీ చేయడం అభినందనీయం : కొలను శ్రీనివాస్ రెడ్డి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : ఎండాకాలం బాటసారుల కోసం మజ్జిగ పంపిణీ చేయడం అభినందనీయం అని కొలను శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రగతి నగర్ కాంగ్రెస్ నాయకులు అల్లాడి మహేష్ గుప్తా, మిత్రబృందం ఆధ్వర్యంలో వేసవికాలంలో మండుతున్న ఎండలను దృష్టిలో ఉంచుకొని ప్రగతి నగర్ త్రీ మంకీ జంక్షన్ వద్ద మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొలను శ్రీనివాస్ రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా అల్లాడి మహేష్ గుప్తా వారి మిత్ర బృందాన్ని అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవికాలంలో పనుల మీద బయటకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా రద్దీ ఎక్కువ ఉన్న ప్రాంతాలలో చలివేంద్రాలు, మజ్జిగ పంపిణీ కేంద్రాలు మరిన్ని ఏర్పాటు చేయాలనీ యువతకు సూచించారు. పెరుగుతున్న ఉష్ణోగ్రతలు వల్ల ఎండ వేడిమి లో వడదెబ్బ తగలకుండా ప్రజలు అందరూ అప్రమత్తంగా ఉండాలని, తప్పనిసరి పరిస్థితుల్లో బయటకు వచ్చేవారు తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నీరుమళ్ళ వెంకటేష్, రాజేందర్, నిజాం వంశీ, వంశీ కిషోర్, నాగేష్, మురళి, శ్రవణ్, పాంపర్తీ రాకేష్, రాకేష్, లక్ష్మణ్, పవన్, భరత్, ప్రశాంత్, రాంబాబు, మోరంపూడి శ్రీనివాస్, మేడ శ్రీనివాస్, మధుసూదన్ రెడ్డి, చింతల శ్రీనివాస్, మా రెడ్డి ప్రశాంత్, శ్రీరామ్ రెడ్డి, రాజు తదితరులు పాల్గొన్నారు.

## డివిజన్లో పర్యటించిన సీనియర్ నాయకులు రామన్ గౌడ్.



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మి రామన్ గౌడ్ సూచన మేరకు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రామన్ గౌడ్ హిమాయత్ నగర్ డివిజన్లో శనివారం పర్యటించారు. ఆదర్శ బస్తి, జనార్దన్ వాడ, దత్త నగర్, రాజ్ మహల్ , వెంకటస్వామి నగర్, మెల్కోటి పార్క్, స్ట్రీట్ నెంబర్ 14 లలో డీసిల్టింగ్ పనులను చేయించారు. వర్షాలు పడినప్పుడు సిల్టింగ్ డ్రైనేజీలోకి వెళ్లి రోడ్లపైకి మురుగునీరు పొంగి అవకాశం ఉన్నందున జిహెచ్ఎంసి సిబ్బందితో సిల్టింగును ఎత్తివేయించారు. జిహెచ్ఎంసి ట్రాక్టర్లు డివిజన్ అంతట సీటు ఏరివేతకు తిప్పారు. అనంతరం జైస్వాల్ లైన్, మేల్కోటి పార్క్ లైన్ ,స్ట్రీట్ నెంబర్ 5 హరిజన కాలనీలో ఉన్న మ్యాన్ హోల్ క్యాప్ లను మార్పించారు. క్యాపులు విరిగి ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున కొత్తవి ఏర్పాటు చేయించారు. జిహెచ్ఎంసి అధికారులతో మాట్లాడి డివిజన్ మొత్తం సిల్టింగ్ ఏరివేత కార్యక్రమం నిర్వహించాలని ఆదేశించారు. నిరంతరం డివిజన్లో పర్యటిస్తూ ప్రజలకు అసౌకర్యంగా ఉన్న పనులను పరిష్కరిస్తూ .. కార్పొరేటర్ దంపతులు ప్రజా సేవకే తామన్నామని నిరూపించుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అనిల్, అభిషేక్ రెడ్డి, జగదీష్ తదితరులు పాల్గొన్నారు

## సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి జన్మదినం సందర్భంగా వృద్ధులకు పండ్లు పంపిణీ చేసిన- గంధం పృథ్వీరాజ్



మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి జన్మదినని పురస్కరించుకొని నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంధం పృథ్వి ఆధ్వర్యంలో అనాధ శరణాలయంలో వృద్ధులకు, చిన్న పిల్లలకు పండ్లు పంపిణీ చేశారు...ఈ కార్యక్రమంలో వెంకటేశం , రమేష్, ఆంజనేయులు చౌదరి, సందీప్, రమాకాంత్, పూర్ణ, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు...

## సర్వ మానవాళికి ఆదర్శప్రాయుడు తారకరాముడు : ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



దుండిగల్ మేజర్ న్యూస్ : ఉన్నత విలువలతో ఉత్తమ జీవనానికి సరైన మార్గాన్ని నిర్దేశించినందునే రామాయణం ఏనాటికైనా నిత్య నూతనం, స్ఫూర్తిదాయకమని, యుగాలు గడిచినా, తరాలు మారినా సర్వ మానవాళికి ఆదర్శప్రాయుడు తారకరాముడని ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు అన్నారు. శనివారం అయోధ్యలోని శ్రీరాముల వారిని ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శంభీపూర్ రాజు, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, సివిల్ సప్లై కార్పొరేషన్ మాజీ చైర్మన్ మారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, తిరుపతి రెడ్డి, బాలకృష్ణా రెడ్డితో కలిసి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనేక వత్తిళ్లకు, ప్రభావాలకు లోనవుతున్న నేటి యువత తమ జీవితాన్ని సార్థకం చేసుకోవాలంటే శ్రీరాముడి ఆదర్శాలను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు.

జీవితంలో ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని గమ్యం చేరాలంటే దృఢ చిత్తం, ఏకాగ్రత, సహనం వంటివి అవసరమని, ఈ సుగుణాలన్నీ ఉన్నందునే శ్రీరాముడు ఆదర్శప్రాయుడిగా జనం గుండెల్లో ఈనాటికీ నిలిచాడని అన్నారు.

## వినియోగదారులకు మంచి సేవలు అందిస్తూ వారి మన్ననలు పొందాలి : ఎమ్మెల్యే వివేకానంద



నిజాంపేట్ మేజర్ న్యూస్ : శుచి, శుభ్రత, నాణ్యత పాటిస్తూ వినియోగదారులకు మంచి సేవలు అందిస్తూ వారి మన్ననలు పొందాలని, వినియోగదారుల అభిరుచికి తగ్గట్టు నడుచుకోవాలని ఎమ్మెల్యే కేపీ వివేకానంద తెలిపారు. శనివారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి పాత గ్రామపంచాయతీ కార్యాలయం సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన అక్షయపాత్ర టిఫిన్ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే కేపీ. వివేకానంద, మల్కాజ్గిరి బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ హాజరై అల్పాహారశాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, పలువురు కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## తుక్కుగూడ సెంటిమెంట్.. పార్లమెంట్ ఎన్నికల సమరశంఖారావం



నిజాంపేట్ మేజర్ న్యూస్ : కాంగ్రెస్కు కలిసొచ్చింన సెంటిమెంట్ తో తుక్కుగూడ వేదికగా పార్లమెంట్ ఎన్నికల సమరశంఖాన్ని పూరించేందుకు సిద్ధమైంది. అసెంబ్లీ ఎన్నికల్లో తుక్కుగూడ సభ కలిసి రావడంతో.. అదే వేదిక నుంచి ప్రచారాన్ని షూరూ చేయనుంది. దేశ ప్రజలను ఆకట్టుకునేలా జనజాతర పేరుతో ఈ సభను నిర్వహిస్తోంది. తుక్కుగూడ సభా వేదిక నుంచి కాంగ్రెస్ జాతీయ మేనిఫెస్టోను తెలుగులో విడుదల చేయనుంది. అలాగే కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రాష్ట్రంలో అమలు చేసే స్కీమ్లను ప్రత్యేకంగా విడుదల చేయనుంది. పార్టీ తరపున పోటీ చేస్తున్న అభ్యర్థుల విజయమే లక్ష్యంగా తుక్కుగూడ జన జాతర భారీ బహిరంగ సభను విజయవంతం చేసేందుకు నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ నుండి నాయకులు, కార్యకర్తలు తమ వంతుగా బలాన్ని చేకూర్చడానికి భారీగా బయలుదేరారు. కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ కొలన్ హనుమంత్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి అధ్వర్యంలో శనివారం భారీగా కారు ర్యాలీతో సభకు బయలుదేరారు. ఈ కార్యక్రమంలో కొలన్ హనుమంత్ రెడ్డి, కొలన్ శ్రీనివాస్ రెడ్డి, నిజాంపేట్ లోని వివిధ డివిజన్లోని నాయకులు మహిళా కాంగ్రెస్ నాయకులు, కార్పొరేటర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చింది.. రైతులకు కష్టాలు తెచ్చింది



యాలాల్,మేజర్ న్యూస్ (ఎప్రిల్ 06): మండల పరిధిలోని లక్ష్మినారాయణపూర్ చౌరస్తాలో తాండూరు నియోజకవర్గం వ్యాప్తంగా బీఆర్ఎస్ రైతు దీక్ష మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ గ్రంథాలయ చైర్మన్ రాజు గౌడ్ మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిద్రలేపడానికి రైతు దీక్షలు చేస్తున్నామన్నారు. వంద రోజుల కాంగ్రెస్ పాలనలో 100లో ఎండిన పంటపొలాలను చూడడానికి రావడం లేదన్నారు. కరెంటు లేదు,నీళ్లు లేవు కన్నీళ్లే మిగిలాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. పంట నష్టపో యిన రైతులకు ఎకరాకు 25 వేల పరిహారం, చనిపోయిన రైతుల కుటుంబాలకు 20 లక్షలు పరిహారం చెల్లించాలి డిమాండ్ చేశారు. కాంగ్రెస్ నాయకులు రాజకీయాలు, చిల్లర మాటలు మాని,రైతులను కాపాడాలని సూచించారు.రైతుల కు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని సూచించారు 2 లక్షల రైతు రుణమాఫీ, రైతుబంధు 15 వేలు,వడ్లకు 500 బోనస్,రైతు కూలీలకు 12 వేలు,కౌలు రైతుల 15 వేలు ఇస్తామని చెప్పిన హామీల్లో ఏ ఒక్కటీ అమలు కాలేదని అన్నారు.మద్దతు ధరకు చట్టబద్ధత కల్పిస్తామన్న బీజేపీ కూడా మాట తప్పిందని గుర్తుచేశారు. కాంగ్రెస్ పార్టీ ఎంపీ రంజిత్ రెడ్డి ఎవరో తెలియని వ్యక్తిని కెసిఆర్ తీసుకువచ్చి చేవెళ్ల ఎంపి చేస్తే ఆస్తుల కోసం కాంగ్రెస్ పార్టీలో చేరిన రంజిత్ రెడ్డి,బీజేపీ ఎంపీ అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డి బి ఆర్ఎస్ పార్టీలో ఎంపీ అభ్యర్థి గెలిపిస్తే బిజెపి పార్టీలో చేరిండు రెండు దొందూ దొందే.పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ప్రజ లు తప్పకుండా గుణపాఠం చెప్పాలని ప్రజలకు పిలుపునిచ్చారు.రైతులకు మేలు చేసే దాకా బీఆర్ఎస్ పోరాడుతుందన్న ఆయన రైతులు ధైర్యంగా ఉండాలి.. ఎవరూ ఆత్మహత్య చేసుకోవద్దు.మీకు అండగా మేముంటామని భరోసా కల్పిం చారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ సీనియర్ నాయకులు శ్రీనివాస చారి,పట్లోళ్ల నర్సింలు, రాజు పటేల్, ఆర్ సి గౌడ్,యాలాల పిఏసిఎస్ వైస్ చైర్మన్ వడ్డె రాములు,మాజీ వైస్ ఎంపీపీ అనంతయ్య ముదిరాజ్, నరుకుల రాజన్ గౌడ్, మాజీ ఏఎంసి డైరెక్టర్ మంత్రి వెంకటయ్య యువ నాయకుడు రాజు గౌడ్ గౌతపూర్‌రాఘుపూర్ వెంకటయ్య, చెన్నారం శివకుమార్ అరవింద్ రెడ్డి,రఘు మాజీ ఏఎంసి డైరెక్టర్ కృష్ణ కుమార్ వివిధ గ్రామాల మాజీ సర్పంచులు ఎంపీటీసీలు బిఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# ఐనాపూర్ పెద్ద చెరువు అభివృద్దికి శ్రీకారం



చెరువును సర్వే చేస్తున్న అధికారులు

దోమ,మేజర్‌న్యూస్ (ఎప్రిల్ 06): ఐనాపూర్ పెద్ద చెరువు అభివృద్ధి గురించి నిధులు మంజూరి గురించి సర్వే చేయడానికీ వచ్చిన నీటిపారుదల అదికారుల బృందం. రెండు నెలల క్రితం నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ని నీటిపారుదల అధికారులను పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి ని కలిసి ఐనాపూర్ పెద్ద చెరువు మరమత్తులకు అభివృద్ధికి నిధులు మంజూరి చేయాలని ఐనాపూర్ మాజి సర్పంచ్ ఆశన్న గౌడ్ అద్వర్యంలో ఐనాపూర్ గ్రామస్థులు కలిసారు. పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు శనివారం నీటిపారుదల అధికారుల బృందం ఐనాపూర్ గ్రామ పెద్ద చెరువును విజిట్ చేసి చెరువు అభివృద్ధి పనులకు మంజూరి గురించి ప్రతిపాదనలు పంపుతామని ఇరిగేషన్ ఎస్.ఈ రంగారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమం లో అధికారులు,ఈ.ఈ రేణుక, డీ.ఈ పార్థసారథి, ఏ.ఈ శ్రీనివాస్ గ్రామ రైతులు మాజీ సర్పంచ్ ఆశన్న గౌడ్,రవి గౌడ్, నల్ల సాయన్న, బుసని కృష్ణ, గుడ్ల నర్సింలు, గార్లపల్లి భీమయ్య, నల్ల నర్సింలు, వెంకటయ్య, బుసని బాలు, ఎండీ సలీం, తదితరులుపాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ జన జాతర చలో తుక్కుగూడ

- తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి



యాలాల్,మేజర్ న్యూస్ (ఎప్రిల్ 06): మండల పరిధిలోనీ వివిధ గ్రామలను నుంచి కాంగ్రెస్ పార్టీ తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో చలో తుక్కుగూడ ఆర్టిసి బస్సు ద్వారా కాంగ్రెస్ కార్యకర్తలు చలో తుక్కుగూడ యాలాల మండల కేంద్రం నుంచి సీనియర్ నాయకుడు పేరి రాజేందర్ రెడ్డి,కోఆప్షన్ సంఘం జిల్లా అధ్యక్షులు అక్బర్ బాబా ఆధ్వర్యంలో తరలిన కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి అధికారం రావడంతో తుక్కుగూడ సెంటిమెంట్ పార్లమెంట్ ఎన్నికల్లో విజయవంతం అవుతుందని అన్నారు. పార్టీ నేతలు,కార్యకర్తలు భారీగా తరలివెళ్లారు.ఈ సారి పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా తుక్కుగూడలో నిర్వహిస్తున్న జన జాతర సభ కలిసోస్తుందని, పార్లమెంట్ ఎన్నికల్లో హస్తం గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు నాగయ్య,గ్రామ కమిటీ ఉపాధ్యక్షులు శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అశోక్ నాయిని, చందు,శేఖర్ తదితరులు తరలి వెళ్లారు.



బస్సులో తుక్కు గూడకు బయలు దేరిన కాంగ్రెస్ నాయకులు

### బాలాజీ ఆడుతా పాడుతా తీయగాలో

## నవీన ఆదర్శ విద్యార్థుల ప్రతిభ



బాలజీ ఆడుతా పాడుతా తీయగా కార్యక్రమంలో నవీన ఆదర్శ విద్యార్థులు

కొడంగల్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 6): పేదల తిరుపతిగా పేరొందిన కొడంగల్ శ్రీ మహాలక్ష్మీ వేంకటేశ్వర స్వామి 44వ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా నిర్వహించిన బాలాజీ ఆడుతా పాడుతా తీయగా కార్యక్రమంలో కొడంగల్ పట్టణంలోని నవీన ఆదర్శ ప్లే అండ్ హైస్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. వివిధ సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న విద్యార్థులు భక్తులను ఆకట్టుకున్నారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ఆలయ ధర్మకర్తలు బహుమతులు అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ డీవీ.నరేశ్‌రాజ్, వైస్ ప్రిన్సిపాల్ సంతోష, పాఠశాల చైర్మన్ డాక్టర్ అనిల్‌రాజ్, శృతి, ఉపాధ్యాయులు, మున్సిపల్ కౌన్సిలర్ శంకర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.



బహుమతులు అందుకున్న విద్యార్థులతో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు

## బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



దోమ, మేజర్‌న్యూస్ (ఎప్రిల్ 06): బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని బీజేపీ దోమ మండల పరిధిలోనిదొంగ ఎంకేపల్లి గ్రామంలో శేరి రాంరెడ్డి ఇంటిపై పార్టీ జెండాను ఎగరేసి, పార్టీ వ్యవస్థాపక నాయకులకు బీజేపి వికారాబాద్ జిల్లా కార్యవర్గ సభ్యులు శేరి రాంరెడ్డి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ కిసాన్ మోర్చా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు శేరి కిష్టారెడ్డి, మాజీ మాడల్ కార్యదర్శి దమి నర్సిములు, బిజెపి సీనియర్ నాయకులు పుట్టి బీమయ్య, అశోక్, పులిందర్ రెడ్డి, పాల్గొన్నారు.

### తాజా మాజీ ఎమ్మెల్యే

## రోహిత్ రెడ్డి అధ్వర్యంలో నేడు ఇఫ్తార్ విందు

- ఎప్పటి మాదిరిగానే ఏర్పాట్లు



తాండూరు మేజర్ న్యూస్ (ఏప్రిల్ 06): తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి అధ్వర్యంలో నేడు ఆదివారం నాడు తాండూరు టౌన్ లో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. నేడు సాయంత్రం ఆరు గంటలకు పట్టణంలో నీ క్లాసిక్ గార్డెన్ లో ఈ విందును ఏర్పాటు చేశారు రంజాన్ మాసం సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి ఎప్పటి మాదిరిగానే ఈ సరి కూడా ముస్లిం సోదరులకోసం ఈ విందును ఏర్పాటు చేశారు ఈ ఇఫ్తార్ విందు కు మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, చేవెళ్ల పార్లమెంట్ బి అర్ ఎస్ పార్టీ అభ్యర్థి జ్ఞానేశ్వర్ తదితరులు హాజరు కానున్నారని టౌన్ ప్రెసిడెంట్ అప్పు పేర్కొన్నారు.

## జుంటుపల్లి శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయంలో టెంకాయలు వేలం



వేలం పాట నిర్వహిస్తున్న దృశ్యం.

యాలాల్,మేజర్ న్యూస్ (ఎప్రిల్ 06): యాలాల మండలం:పరిధిలో శనివారం చారిత్రకంగా ప్రసిద్ధ దివ్య క్షేత్రంగా జుంటుపల్లి శ్రీరామ క్షేత్రం వెదజల్లుతున్న జుంటుపల్లి శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో ఈనెల 17 శ్రీరామనవమి పురస్కరించుకొని శనివారం దేవాలయం ప్రాంగణంలో దేవాదాయ శాఖ పర్యవేక్షణ అధికారి శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో టెంకాయలు, వేలం రూ 1,83500 వారికల్ గోపాల్,లడ్డు ప్రసాదం,పులిహోర వేలం రూ 1,85500 శ్రీరామ్ వీరేశం దక్కించుకున్నాడు. భక్తుల కోసం వేలంపాట నిర్వహించారు,ఈ కార్యక్రమంలో దేవాలయ మేనేజర్ బాలరాజ్, ఆలయ చైర్మన్ హన్మంత్ రావు,ఆలయం ప్రధాన అర్చకులు వదిరాజ్ జోషి, వివిధ గ్రామాల మాజీ సర్పంచ్లు వెంకట్ రెడ్డి,లక్ష్మమప్ప,గ్రామస్తులు నర్సిరెడ్డి, నాగిరెడ్డి, ఉదేర మాలప్ప, బాబు పాల్గొన్నారు.

### తుక్కుగూడ సభకు బయలుదేరిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు



కొడంగల్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 6): తుక్కుగూడలో శనివారం జరిగిన బహిరంగ సభకు కొడంగల్ మండలం నుంచి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలి వెళ్లారు. మండలంలోని పెద్దనందిగామ గ్రామం నుంచి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ సంజీవరెడ్డి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు వాహనాల్లో తుక్కుగూడ సభకు బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

- గ్రామల్లో నేను చేసిన పనులే స్వాగతం పలుకుతున్నాయి
- చేవెళ్ల బీజేపీ ఎంపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి
- మొమిన్‌పేటలోని పలు గ్రామాల్లో పర్యటించిన కొండా



సమావేశంలో మాట్లాడుతున్న కొండా విశ్వేశ్వర్ రెడ్డి.



వృద్దులతో మాట్లాడుతున్న కొండా విశ్వేశ్వర్ రెడ్డి.

మొమిన్‌పేట్,మేజర్‌న్యూస్(ఏప్రిల్06):సంక్షేమ పథకాల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని చేవెళ్ల బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి తెలిపారు. ప్రజా ఆశీర్వాద యాత్రలో భాగంగా శనివారం ఆయన మొమిన్‌పేట మండల పరిధిలోని చంద్రాయన్ పల్లి, కోల్ కొంద, అమ్రాదికుర్దు, మేకవనంపల్లి, రాళ్లగుడిపల్లి, టేకులపల్లి, మల్లారెడ్డిగూడెంలలో పర్యటించారు. ఈ సందర్బంగా ఆయన గ్రామల్లో ప్రజల సమస్యలు నేరుగా అడిగి తెలుసుకున్నారు. తను ఎంపిగా గెలిచిన అనంతరం ప్రజల సమస్యలు తీరుస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ.....చేవెళ్ల పార్లమెంట్ పరిధిలోని గ్రామాల్లో ఐదేళ్ల క్రితం వరకు నేను చేసిన అభివృద్ధి పనులే ఇప్పుడు నన్ను పలకరిస్తున్నాయన్నారు. 2014 నుంచి 2019 వరకు తాను ఎంపీగా ఈ ప్రాంతంలో చేసిన అభివృద్ధి పనులు ఇప్పటికీ ప్రజలకు అందుబాటులో ఉన్నాయని అన్నారు. ఎంపీ ల్యాండ్స్ నిధుల ద్వారా చేవెళ్ల పరిధిలోని సుమారు 400 గ్రామాల్లో అనేక అభివృద్ధి పనులు చేపట్టానని ఆయన ఈ సందర్బంగా గుర్తు చేశారు. గత ఐదేళ్లలో ఇప్పటి ఎంపీ రంజిత్ రెడ్డి సామాన్య ప్రజలను పట్టించుకోలేదని అన్నారు. ఇక రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదలకు సంక్షేమ పథకాలను అందించడంలో పూర్తిగా విఫలమైందని ఆయన ఆరోపించారు. ప్రజా ఆశీర్వాద యాత్రలో భాగంగా గ్రామాల్లోకి వెళ్లిన తనను నిరుపేదలు, ముసలి వాళ్ళు, మహిళలు తమకు పెన్షన్ సరిగ్గా అందడం లేదని వాపోతున్నారని ఆయన చెప్పారు. కాంగ్రెస్ పార్టీ చెబుతున్న ఐదు గ్యారంటీలు, ఆరు గ్యారంటీలు ప్రజల పాలిట చెంప దెబ్బలుగా మారాయని అన్నారు. కేంద్రంలో మరోసారి నరేంద్ర మోడీ ప్రభుత్వం కొలువు తీరబోతోందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు మాధవరెడ్డి, నాయకులు విజయభాస్కర్ రెడ్డి,పాండుగౌడ్, మండల కార్యకర్తలు, బూత్ ఇన్చార్జీలు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# సీనియర్ సిటిజన్స్‌కి పక్కా భవనం నిర్మిస్తాం

- కార్పొరేషన్ అభివృద్ధికి సీనియర్ సిటిజన్స్ సలహాలు ఎంతో అవసరం
- పీర్జాదిగూడ మేయర్ జక్క వెంకట్ రెడ్డి



సీనియర్ సిటిజన్స్ సమావేశంలో మేయర్ జక్క వెంకట్ రెడ్డి.

మేడిపల్లి మేజర్ న్యూస్ (ఏప్రిల్ 06): పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 20వ డివిజన్ తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జె లక్ష్మా రెడ్డి ఆధ్వర్యంలో శనివారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మేయర్ జక్క వెంకట్ రెడ్డి. కార్పొరేటర్ కౌడే పోచయ్య పాల్గొని నూతన కమిటీ సభ్యులకు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కార్పొరేషన్ అభివృద్ధిలో సీనియర్ సిటిజన్ సలహాలు ఎంతో ప్రయోజనంతో కూడినవని. వారు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. చెన్నారెడ్డి ఎనక్లేవ్ పార్కులో సూమారు 10 లక్షల వ్యయంతో పక్కా భవనం నిర్మిస్తామని, డివిజన్ పరిధిలోని పార్కులలో కూర్చోవడానికి బెంచిలను ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు లేతాకుల రఘుపతిరెడ్డి. ఏనుగు మనోరంజన్ రెడ్డి, అస్సోసియేషన్ ఉపాధ్యక్షులు వి.చంద్ర శేఖర్, ఆనందరావు, ప్రధాన కార్యదర్శి ఎం. లక్ష్మా రెడ్డి. సంయుక్త కార్యదర్శి మురళీకృష్ణ, బిక్షపతి, కోశాధికారి జి. హరినాథ్. గేమ్స్ సెక్రటరీ కిరణ్ బాబు, సాంస్కృతిక కార్యదర్శి సూర్య నారాయణ్, కార్యనిర్వాహక కార్యదర్శి మనోహర్ రెడ్డి, సలహాదారు కార్యదర్శి రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ రైతు వ్యతిరేక ప్రభుత్వం: మాజీ ఎమ్మెల్యే ఆనంద్




వికారాబాద్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 06): కాంగ్రెస్ రైతు వ్యతిరేక ప్రభుత్వం అని మాజీ ఎమ్మెల్యే ఆనంద్ అన్నారు. శనివారం బీఆర్ఎస్ పార్టీజిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ వికారాబాద్‌లోని ఆర్డీఓ కార్యాలయం వద్ద రైతు దీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రైతు దీక్షలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ వ్యాప్తంగా రైతు వ్యతిరేక విధానాలు అవాలంభిస్తోందని ఆరోపించారు. సాగు నీరు ఇవ్వకుండా, రైతు బంధు, రుణ మాఫీ వంటి పథకాలను నిర్వీర్యం చేస్తుందన్నారు. వరి పంటకు బోనస్ ఇవ్వకుండా, ఎండిపోయిన పంటలకు నష్ట పరిహారం ప్రకటించకుండా రైతులను మోసం చేస్తోందన్నారు. గత ప్రభుత్వాన్ని బదులం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ చూస్తుందని, రైతుల పంటలు ఎండిన రైతులు ఆత్మహత్యలు చేసుకున్న పట్టించుకోవడం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నెరవేర్చాలని 24 గంటల కరెంట్ ఇస్తామని సగం కరెంట్ కూడా రైతులకు ఇవ్వడం లేదని మండి పడ్డారు. రైతులకు పెట్టుబడి సాయం రూ. 15 వేలు ఇస్తామని ఇప్పటి వరకు ఇవ్వలేదన్నారు. మండుటెండల్లో రైతులకు నీళ్లు తాపే సోయి కాంగ్రెస్ వారికి లేదని మిషన్ భగీరథ నీటిని గత ప్రభుత్వం అందించిందని దాన్ని కొనసాగించలేని స్థితిలో కాంగ్రెస్ దద్దమ్మలు ఉన్నారన్నారు. ఎంపీ ఎన్నికలకు ముందు అన్ని హామీలు అమలు చేస్తామని చెప్పి ఇప్పుడు కోడ్ ను సాకుగా చూపిస్తున్నారని పేర్కొన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు తప్పని సరిగా బుద్ధి చెప్పాలన్నారు. బీఆర్ఎస్ పై బురద జల్లడం మాని ఎన్నికల హామీలను నెరవేర్చే విధంగా పని చేయాలని సూచించారు. ఈ దీక్షలు ఆరంభం మాత్రమేనని మా పార్టీ ఉద్యమ పార్టీని అని మళ్లీ ఉద్యమ బాట పడుతామని వేటాడి వెంటాడుతమని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టిఎస్ఈడబ్ల్యుఐడిసి మాజీ చైర్మన్‌నాగేదర్ గౌడ్, మండల అధ్యక్షులువేనుగోపాల్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, కౌన్సిలర్లు గోపాల్, నాయకులు పెద్ద అంజయ్య,తదితరులు పాల్గొన్నారు.



దీక్ష కార్యక్రమంలో మాటాడుతున్న మాజీ ఎమ్మెల్యే ఆనంద్.

# కోడెథాన్ పోటీలో నగదు బహుమతిని గెలుచుకున్న ఏయూ విద్యార్థులు



ఘట్కేసర్, మేజర్ న్యూస్(ఏప్రిల్, 06):మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో గల అనురాగ్ యూనివర్సిటీ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విద్యార్థులు జాతీయ స్థాయి పోటీల్లో నగదు బహుమతులు గెలుచుకున్నారు. ఐఐటీ–హైదరాబాద్‌లో ఫోర్జ్ పూర్వ విద్యార్థి నిర్వహించిన కెరీర్– కార్పొరేట్ ఫెస్ట్ అచ్యుత్ నంగునూరి, కందూరు అభిలాష్ రెడ్డి, రౌతు సందీప్, మిట్టపల్లి శ్రావణి, కోకొండ సాయి నిఖిల్ రెడ్డిలతో కూడిన ప్రాబ్లమ్ ట్రన్‌కేటర్స్ టీం 24 గంటల హ్యాకథాన్‌లో "ఫోర్జ్ ఇన్‌స్పైరా"లో రూ. ఐదు వేల నగదు బహుమతితో పాటు 3వ స్థానాన్ని దక్కించుకున్నారు. గత నెల చివరి వారంలో రెండు రోజుల పాటు నిర్వహించిన కోడెథాన్" పోటీలో రౌతు సందీప్, మిట్టపల్లి శ్రావణి రూ. పదివేల నగదు బహుమతిని గెలుచుకోవడంతో పాటు 1వ స్థానంలో నిలిచారు. అచ్యుత్ నంగునూరి కె. అభిలాష్ రెడ్డి 2వ స్థానంతో పాటు రూ 5 వేల రూపాయల నగదు బహుమతిని సాధించారు. కోడెథాన్ పోటీ మార్చి 31, 2024న జరిగింది. అంజలి ఆర్య, ఆదిత్య కులకర్ణి మరియు బిత్రా మనస్వీర్‌లతో కూడిన టీమ్ కర్మ, "ఐడియాథాన్" పోటీలో 7వేల రూపాయల నగదు బహుమతితో పాటు 2వ స్థానాన్ని పొందారు. ఈ సందర్భంగా విద్యార్థులను సీఎస్ఈ డీన్ ప్రొఫెసర్ జి. విష్ణుమూర్తి, డీన్ ఎస్ఓఈ ప్రొఫెసర్ వీ విజయ కుమార్ అభినందించారు. విద్యార్థుల అంకితభావం– ప్రతిభను ప్రతిబింబిస్తుందని మరియు సిఎస్సి విభాగానికి, అనురాగ్ విశ్వవిద్యాలయానికి గర్వకారణం అన్నారు.

# నెట్ వర్కింగ్‌ను మెరుగుపరచుకోవాలి



ఘట్కేసర్, మేజర్ న్యూస్( ఏప్రిల్, 06):విద్యార్థులు నెట్ వర్కింగ్ ను మెరుగు మెరుగుపరుచు కోవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని ఐఈఈఈ చైర్ పర్సన్ డాక్టర్ వై. విజయ లతా రెడ్డి అన్నారు. ఘట్ కేసర్ మండలం వెంకటాపూర్ లోని అనురాగ్ విశ్వవిద్యాలయంలో డిపార్ట్మెంట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఐఈఈఈ – ఎస్ఎస్ఐటి (సొసైటీ ఆన్ సోషల్ ఇంప్లికేషన్స్ ఆఫ్ టెక్నాలజీ) విద్యార్థి అధ్యాయాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి అతిథిగా ఐఈఈఈ చైర్ ప్రొఫెసర్ డాక్టర్ వై. విజయలత రెడ్డి ప్రారంభించారు. యూనివర్సిటీ డీన్ వి. విజయ కుమార్, డీన్, బ్రాంచ్ కౌన్సిలర్ లు డాక్టర్ ఎం. సంతోష్, ప్రొఫెసర్ ఎ.ప్రశాంత్ రావు, రీసెర్చ్ అండ్ డెవలప్ మెంట్ ఐటి డిపార్ట్మెంట్ డాక్టర్ కె.ఎస్. రెడ్డి, అధ్యాపక సమన్వయకర్త డాక్టర్ జి.ఎల్. ఆనంద్ బాబుదీపం వెలిగించి భక్తిగీతాలతో సభను ప్రారంభించారు. ప్రొఫెసర్ వి. విజయ కుమార్ ఈ సమా వేశాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. మరియు ఇతర కళాశాలలతో సహకరించడానికి మరియు ఈవెంట్లను నిర్వహించడానికి విద్యార్థులను ప్రోత్సహించారు. ఐఈఈఈ–ఎస్ఎస్ఐటి లోగో మరియు వెబ్సైట్ను ఆవిష్కరించడానికి అధ్యాపక సమన్వయ కర్త డాక్టర్ ఎల్. ఆనంద్ బాబు డాక్టర్ వై. విజయలతారెడ్డిల ను ఆహ్వానించారు. విజయలత రెడ్డి విద్యా ర్థులను ఐఈఈఈ– ఎస్ఎస్ఐటి లలో ఎస్ఎన్ఐఐటి లోగోను ఆవిష్కరిస్తున్న విజయలతా రెడ్డి సభ్యులుగా ఉండమని ప్రోత్సహించా రు. మరియు విద్యార్థులు పేపర్లను ప్రచురించాలని మరియు వివిధ ప్రదేశా లలో సమావేశాలకు హాజరు కావాలని మరియు నెట్వర్కింగ్ను మెరుగుపరచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమ ంలో250 మందికి పైగా విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇసుక ట్రాక్టర్ పట్టుకున్న పోలీసులు

తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ (ఏప్రిల్ 06): కరణ్ కోట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వీరిశెట్టిపల్లి గ్రామ చివర కాగ్న నది వాగులో సాయంత్రం ఓ గ్రామానికి చెందిన ఇసుక ట్రాక్టర్ ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్నట్లు తెలుసుకున్న పోలీస్‌లు తనిఖీలు చేశారు. తాండూరు డివిజన్లో హెడ్ కానిస్టేబుల్ దస్తప్ప ఆధ్వర్యంలో ఒక టీం ను ఏర్పాటు చేసి ప్రత్యేకంగా సమాచారం తెలుసుకొని ఇసుక ట్రాక్టర్ ను పట్టుకొని కరణ్ కోట్ పోలీస్ స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసినట్లు తెలుస్తుంది.